ప్రజాశక్తి

బుధవారం 6 డిసెంబర్ 2023

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

మిచౌంగ్.. ముంచేెన్

◆ విశాఖ లోతట్టు ప్రాంతాలు జలమయం ◆ సముద్రం అల్లకల్లోలం, రోడ్డును తాకిన అలలు ◆ పోర్టులో కొనసాగిన ఒకటో నెంబరు హెచ్చరిక ◆ కొనసాగుతున్న విమానాల రద్దు ◆ అన్నదాతకు తీవ్ర నష్టం ◆ పరిహారం అందించి ఆదుకోవాలి : సిపిఎం

మిచౌంగ్ తుపాను విశాఖ, అనకాపల్లి జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపింది. అన్నదాతకు కన్నీళ్లను మిగిల్చింది. చేతికొచ్చిన పంట తన కళ్లముంగిటే నీట మునుగుతుంటే రైతన్నలు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. సముద్ర తీరం భయానకంగా మారింది. ఆర్‌కె.బీచ్ కోతకు గురైంది. పోర్టులో ఒకటో నెంబర్ హెచ్చరిక మంగళవారమూ కొనసాగింది. పలు విమాన సర్వీసులు తుపాను నేపథ్యంలో రద్దయ్యాయి. విశాఖలోని లోతట్టు ప్రాంతాలు జలమయమై ఇళ్లలోకి నీరు చేరింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.



యలమంచిలి మండలం తెరువుపల్లిలో నీటమునిగిన వరిచేను

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

తుపాను తీరం దాటిన క్రమంలో సృష్టించిన వర్ష బీభత్సంతో మంగళవారం విశాఖ నగరంలోని డ్రైనేజీలన్నీ రోడ్లపై పొంగిపొర్లాయి. పలు చోట్ల ఈ వరద నీరు ఇళ్లల్లోకి వచ్చి ప్రజానీకాన్ని అవస్థలకు గురిచేసింది. దొండపర్తి, చావుల మదుం, చంద్రానగర్, మాధవదార, కెఆర్‌ఎం.కాలనీ, అల్లిపురం, మద్దిలపాలెం, జ్ఞానాపురం, న్యూకాలనీ, తాటిచెట్ల పాలెం వంటి చోట్ల డ్రైనేజీలు పొంగి అందులో చెత్తా చెదారాలు తుపాను నీటితో కలిసి రోడ్లపై ఏరులై పారాయి. మధ్యాహ్నం నుంచి తీరం వెంబడి గాలులు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో వీచాయి. విశాఖ పోర్టులో ఒకటో నెంబర్ హెచ్చరిక కొనసాగింది. జివిఎంసి, విశాఖ ఆర్‌డిఒ కార్యాలయం, జిల్లా కలెక్టరేట్‌లలో నిర్వహిస్తున్న కంట్రోల్ రూమ్‌లను 'ప్రజాశక్తి' సంప్రదించగా మనుషులకు ఎక్కడా నష్టం జరగలేదని, లోతట్టు, పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయని, అధికార యంత్రాంగం తక్షణ ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు



పూర్ణామార్కెట్ ఏరియాలో నీటిలోనే సాగుతున్న రాకపోకలు

సముద్రం కల్లోలం

గడిచిన మూడు రోజులుగా సముద్రం అల్లకల్లోలంగా మారింది. జాలారిపేట, కోస్టల్ బ్యాటరీ ఏరియాలలో సముద్రపు అలలు రోడ్డును తాకాయి. పెద్ద ఎత్తున కెరటాలు ఎగిసిపడ్డాయి. ఇదిలా ఉండగా విశాఖ నుంచి దేశీయంగా రాకపోకలు సాగించే 23 ఇండిగో విమాన సర్వీసులు మంగళవారం రద్దయ్యాయి.

నేలకొరిగిన 11 వేల ఎకరాలు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి, విలేకరులు

తుపాను ప్రభావంతో జిల్లా అంతటా భారీగా వర్షాలు పడ్డాయి. గాలులకు అనేక ప్రాంతాల్లో వరిపంట నేలకొరిగింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో ఒరిగిన వరిచేను తడిసిపోయింది. ఒకటి, రెండు రోజుల్లో కోయాల్సిన వరి పంట భారీ వర్షాలకు కళ్లముందు నేల మిగతా 2లో..



తుమ్మపాలలో నీటమునిగిన పంటను చూపుతున్న సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి లోకనాథం తదితరులు

దసపల్లా భూముల స్వాహాకు రంగం సిద్ధం

▶ వార్త 2లో..

ఓట్ల తొలగింపుపై సిబిఐకి ఫిర్యాదు

▶ వార్త 2లో..

కెకె లైన్‌లో రైళ్లు రద్దు, దారి మళ్లింపు

▶ వార్త 2లో..

కాల్సినెడ్ అల్యూమినా హ్యాండ్లింగ్‌లో రికార్డు

ప్రగతి పథాన విశాఖ పోర్టు ట్రస్టు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం పోర్టు అథారిటీ మరో రికార్డు నెలకొల్పింది. ఒకే నెలలో 7630 మెట్రిక్ టన్నుల కాల్సినెడ్ అల్యూమినాను హ్యాండిల్ చేయడం ద్వారా తన కీర్తి కిరీటంలో మరో కలికితురాయిని ఇముడ్చుకుంది. ఉత్కల్ అల్యూమినా ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ ఎంవిహెచ్‌సి నౌకలో సరుకును హ్యాండిల్ చేయడం ద్వారా ఈ రికార్డును నెలకొల్పింది. పోర్టు కొద్ది రోజుల క్రితమే 7549 మెట్రిక్ టన్నుల కాల్సినెడ్ అల్యూమినాను హ్యాండిల్ చేసిన విషయం తెలిసిందే. ఆ రికార్డును తాజాగా అధిగమించింది. ఎంవిహెచ్‌సి నౌకకు శ్రావణ్ షిప్పింగ్ సర్వీస్, ఈశ్వర్ షిప్పింగ్ సర్వీసులు స్టీమర్ ఏజెంట్లుగా వ్యవహరిస్తున్నాయి. ఈ రికార్డును సాధించడంలో కృషి చేసిన స్టీమర్ ఏజెంట్లను, స్టీవ్‌డోర్స్‌ను పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు అభినందించారు. పోర్టు ట్రాఫిక్ మేనేజర్ బి.రత్నశేఖర్‌రావుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో పోర్టు మరింత ప్రగతి కనబరచాలని ఆకాంక్షించారు. పోర్టు సిబ్బంది మరింత కృషి చేయడం ద్వారా మంత్రిత్వ శాఖ విధించిన లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. రికార్డును సాధించడంలో కృషి చేసిన ట్రాఫిక్ విభాగం సిబ్బందిని పోర్టు డిప్యూటీ ఛైర్మన్ దుర్గేష్ కుమార్ దూబె, కార్యదర్శి వేణుగోపాల్ అభినందించారు.



విశాఖ పోర్టు (ఫైల్ ఫొటో)

నేటి జివిఎంసి సర్వసభ్య సమావేశం వాయిదా

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటల నుంచి జరగాల్సిన జివిఎంసి సర్వసభ్య సమావేశాన్ని బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుపాను కారణంగా వాయిదా వేసినట్టు మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. ఈ మేరకు ఆమె మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తుపాను కారణంగా ఉత్పన్నమైన ప్రతికూల పరిస్థితుల దృష్ట్యా నగర ప్రజలకు అందిస్తున్న సేవలలో, సహాయక చర్యలలో ప్రజాప్రతినిధులు, వార్డు కార్పొరేటర్లు, జివిఎంసి యంత్రాంగం నిమగ్నమై ఉన్నందున డిప్యూటీ మేయర్లు, ఫ్లోర్ లీడర్ల అభ్యర్థన మేరకు సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలిపారు.

సిపిఎం కార్పొరేటర్ లేఖ

తుపాను నేపథ్యంలో జివిఎంసి కౌన్సిల్‌ను వాయిదా వేయాలని తొలుత సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు జివిఎంసి కమిషనర్‌కు, మేయర్‌కు లేఖ రాశారు. దీంతో వారు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి

విశాఖ కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆర్‌డిఒలు, ఇఆర్‌ఒలు, ఎఇఆర్‌ఒలు, బిఎల్‌ఒలు, ఎంపిడిఒలు, కళాశాలల ప్రిన్సిపాళ్లతో తన క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువతకు అవగాహన కల్పించి ఓటరుగా నమోదు చేయాలన్నారు. 18 ఏళ్లు నిండిన వారితో పాటు 2024 జనవరి నాటికి 18 ఏళ్లు నిండబోయే వారిని కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. అందుకోసం ఆయా కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రానున్న మూడు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ఓటరు నమోదు పట్ల ఆయా కళాశాలల్లో నిర్వహించే తరగతుల్లో అవగాహన కల్పించడం ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఓటరు నమోదు ఫిజికల్‌గానూ, ఆన్‌లైన్ ద్వారానూ నమోదు చేసుకోవచ్చని, ఫిజికల్‌గా నమోదు చేసుకోలేని వారు ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



మొదటి పేజీ తరువాయి..

మిచౌంగ్.. ముంచెన్

కొరగడంతో అన్నదాత కన్నీటి పర్యంతమవుతున్నాడు. జిల్లాలో సోమ, మంగళవారాల్లో కురిసిన వర్షాలతో 85.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. సోమవారం 5.4 మిల్లీమీటర్లు నమోదుకాగా, మంగళవారం ఉదయం 8.30 గంటల వరకు 28.1 మిల్లీమీటర్లు, ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు 52.3 మిల్లీమీటర్లు కురిసింది. వ్యవసాయశాఖాధికారుల అంచనా ప్రకారం మండలాల్లో దాదాపు 11 వేల ఎకరాల వరి నేలకొరిగి, తడిసింది. అనధికారికంగా ఆయా ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు దాదాపు 25 వేల ఎకరాలకుపైగా వరిపంట గాలులకు నేలకొరిగి తడిసింది. బుధవారం కూడా గాలులతో కూడిన భారీ వర్షాలు కొనసాగితే వరి పంట నష్టం తీవ్రంగా వుంటుంది. తడిసిన వరిచేను ధాన్యం రకం మారుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. నేలకొరిగిన వరిపంటపై నీరు పారితే కోయడానికి కూడా పనికిరాదని చెబుతున్నారు.

జిల్లాలోని జలాశయాలు, నదీపరివాహక ప్రాంతాల్లోని నర్సీపట్నం, గొలుగొండ, నాతవరం, చీడికాడ, నక్కపల్లి, పాయకరావుపేట, మాడుగుల, కోటవురట్ల, యలమంచిలి మండలాల్లో ఎక్కువ పంట నష్టం వాటిల్లింది. రెండ్రోజుల పాటు కురిసిన వర్షాలకు అత్యధికంగా కోటవురట్ల మండలంలో 146.4 మిల్లీమీటర్లు నమోదుకాగా, అత్యల్పంగా పాయకరావుపేట మండలంలో 32.7 మిల్లీమీటర్లు నమోదైంది. కోటవురట్ల, నర్సీపట్నం, మాకవరపాలెం, నక్కపల్లి, కశింకోట, అచ్యుతాపురం, రోలుగుంట, కె.కోటపాడు, సబ్బవరం మండలాల్లో 91.8 నుంచి 146.4 మిల్లీ మీటర్ల మధ్య వర్షపాతం నమోదైంది. 70.6 నుంచి 89.3 మిల్లీమీటర్ల మధ్యలో ఎస్.రాయవరం, గొలుగొండ, యలమంచిలి, పరవాడ, అనకాపల్లి, చోడవరం, బుచ్చెయ్యపేట, రావికమతం, మునగపాక మండలాల్లో వర్షం కురిసింది. రాంబిల్లి, మాడుగుల, చీడికాడ, నాతవరం, దేవరాపల్లి, పాయకరావుపేట మండలాల్లో 32.7 నుంచి 69.4 మిల్లీ మీటర్ల మధ్య వర్షపాతం నమోదైంది. భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. తాళ్లపాలెం వద్ద నీరు నిల్వవుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మునగపాకలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జలమయమైంది. అనకాపల్లి ఆవఖండంలో వరి పొలాల్లో నీరు నిల్వవుంది. యలమంచిలి మండలం తెరువుపల్లిలో వరి పొలాలు గాలులకు నేలకొరిగాయి. యలమంచిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లోకి మురుగునీరు చేరింది. కాలువలు పారకపోవడంతో నీరంతా రోడ్డుపైకి చేరింది. గొలుగొండ మండలం అమ్మపేటలో కోతకోసిన వరి వర్షాలకు తడిచిపోయింది. కళ్లాలకు పంట చేరకముందే పంటంతా తడిసింది. పెట్టిన పెట్టుబడులు కూడా రావని అమ్మపేటకు చెందిన గొల్ల సత్యనారాయణ వాపోయాడు. ప్రభుత్వం పంట నష్టం పరిహారం చెల్లించకపోతే అప్పులపాలవుతామని అన్నాడు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సిపిఎం నాయకులు పర్యటించారు. మునిగిన, తడిసిన వరి చేనును పరిశీలించారు. నష్టపరిహారం అందజేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

కెకె లైన్‌లో రైళ్లు రద్దు, దారి మళ్లింపు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుపాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా కొత్తవలస-కిరండూల్ లైన్‌లోని త్యాడ-శివలింగపురం సెక్షన్‌లో ట్రాక్‌పై బండరాయి పడిపోవడంతో ఆ మార్గంలో రైళ్లు రద్దయ్యాయని రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి తెలిపారు. ఈ క్రమంలో 18514 విశాఖపట్నం-కిరండూల్ నైట్ ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 5న, 18513 కిరండూల్-విశాఖపట్నం నైట్ ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 6న, 08552 కిరండూల్-విశాఖపట్నం ప్యాసింజర్ స్పెషల్ డిసెంబర్ 7న రద్దయ్యాయి. అంతేకాకుండా 18513 కిరండూల్-విశాఖపట్నం నైట్ ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 5న కోరాపుట్-రాయగడ-విజయనగరం-కొత్తవలస మీదుగా దారి మళ్లించిన మార్గంలో నడవనున్నట్లు అధికారులు తెలిపారు.

39వ వార్డులో ఎమ్మెల్యే వాసుపల్లి ప్రజా దర్బార్

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నానని విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. మంగళవారం జివిఎంసి 39వ వార్డు లక్ష్మీటాకీస్ బస్ స్టాప్ దగ్గరలో ప్రజాదర్బార్ సందర్భంగా స్థానికులు పలు అంశాలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గణేష్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం చైర్మన్ కొల్లి సింహాచలం, సౌత్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో పర్యటన

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నియోజకవర్గంలోని పాత నగరం ఏరియా జలమయమైంది. ఈ విషయం తెలియడంతో 39వ వార్డులోని ఫెర్రీ రోడ్డు, చిలకపేట తదితర ప్రాంతాలలో ఎమ్మెల్యే గణేష్ కుమార్ పర్యటించారు.

దసపల్లా భూముల స్వాహాకు రంగం సిద్ధం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : దసపల్లా భూములను కాజేయడానికి అధికార పార్టీ నాయకులు రంగం సిద్ధం చేశారని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ అన్నారు. మంగళవారం మేఘాలయ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దసపల్లా భూములు ప్రభుత్వానివా, ప్రైవేటువా అని ఆర్‌టిఐ ద్వారా అడిగినప్పుడు అవి ప్రభుత్వ భూములని, 22/ఎలో ఉన్నాయని గత నవంబర్‌లో తహశీల్దారు నోటీసులు విడుదల చేశారని గుర్తు చేశారు. గ్రౌండ్ రెంట్ పట్టాలుగా ఉన్న దసపల్లా భూములను ప్రైవేటు వ్యక్తులకు ఏ విధంగా కట్టబెట్టారని ప్రశ్నించారు. నిషేధిత జాబితాలో ఉన్న దసపల్లా భూముల్లో మధ్యవర్తి దాట్ల సుబ్బరాజుకు 2700 గజాలలో భవన నిర్మాణానికి ఏ విధంగా అనుమతి ఇచ్చారని ప్రశ్నించారు. నిషేధిత జాబితాలో ఉన్న 40 అడుగుల దసపల్లా రోడ్డులో 100 అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డును జివిఎంసి అధికారులు ప్రజాధనంతో వేస్తున్నారన్నారు. దసపల్లా భూములను ముఖ్యమంత్రి జగన్ వైసిపి నేతలకు ధారాదత్తం చేశారని సాక్ష్యాధారాలతో సహ గతంలోనే బయటపెట్టామని చెప్పారు. సర్క్యూట్ హౌస్ నుంచి నౌరోజీ రోడ్డుకు రహదారులు ఏర్పాటు చేస్తున్నారని, వైసిపి ఎంపీ కుటుంబం కోసం జివిఎంసి మాస్టర్ ప్లాన్ ఇచ్చారని ఆరోపించారు. ఆ భూములను కురుపాం రాజులు ప్రభుత్వానికి ఇచ్చారన్నారు.

ప్లాన్ పెండింగ్‌లో ఉండగా 84 ప్లాట్లకు నిబంధనలు తుంగలో తొక్కి జివిఎంసి పన్నులు ఏ విధంగా వేశారని ఆయన నిలదీశారు. వీటికి ప్లాన్ అప్రూవల్, ఆక్యుపేషన్ సర్టిఫికెట్లు లేవన్నారు. సమావేశంలో కార్పొరేటర్ కందుల నాగరాజు, జనసేన చోడవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివిఎస్ఎన్.రాజు, పసుపులేటి ఉషాకిరణ్, రేవతి పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపుపై సిబిఐకి ఫిర్యాదు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఓట్ల తొలగింపు వ్యవహారంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాత్రపై తెలుగుశక్తి అధ్యక్షులు బివి.రామ్ సిబిఐకి మంగళవారం ఫిర్యాదు చేశారు. అక్రమ మార్గంలో మరోసారి అందలం ఎక్కేందుకు ప్రయత్నం చేస్తున్న జగన్మోహన్ రెడ్డిపై విచారణ జరిపించాలంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం 26 జిల్లాల ఎన్నికల అధికారులు ఎటువంటి సమాచారమూ లేకుండానే రాష్ట్ర మొత్తంగా 20 లక్షల మంది ప్రజల ఓటు హక్కును అక్రమంగా తొలగించారని ఆరోపించారు. దీనిలో వాలంటీర్ వ్యవస్థ అత్యంత కీలకంగా పని చేసిందన్నారు. 50 ఇళ్లకు ఒక వాలంటీర్‌చే సిఫా పెట్టి వారు ఏ పార్టీకి అనుకూలంగా ఉన్నారనే విషయం తెలుసుకొని ఓటును తొలగించారన్నారు. గరుడ యాప్ ద్వారా ఓట్లు తొలగింపు అక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. తన ఫిర్యాదుకు విశాఖలోని సిబిఐ ఎస్‌పి మురళీ రంబా సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో టిడిపి విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, డాక్టర్ పపూర్ నికుంజ్, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ మార్కెట్లోకి టాటా మోటార్స్ నూతన వాహనాలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్ నుంచి సరికొత్త ఇంట్రా వి70, ఇంట్రా వి20 గోల్డ్, ఏస్ హెచ్ టిలను విశాఖ మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నట్టు టాటా మోటార్స్ విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిరీష్ వాఘ్ తెలిపారు. మద్దిలపాలెంలోని టాటా మోటార్స్ కార్యాలయంలో ఆయన మంగళవారం మాట్లాడుతూ కొత్త వాహనాలు మెరుగైన ఇంధన ఆదాతో ఎక్కువ దూరాలకు ఎక్కువ లోడ్‌లను మోసుకెళ్లేలా రూపొందించ బడ్డాయన్నారు. అత్యుత్తమ క్లాస్ ఫీచర్‌లను అందించడంతోపాటు ఈ వాహనాలు వివిధ రకాల వినియోగాల కోసం ఉపయోగపడతాయన్నారు. ఈ వాహనాల బుకింగ్‌లు అన్ని టాటా మోటార్స్ సీవీ డీలర్‌షిప్‌లలో మొదలయ్యాయని అన్నారు.

ఎస్‌డిటిపిల అభివృద్ధికి ప్రణాళిక

ప్రజాశక్తి - కలెక్టరేట్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్లను అప్‌గ్రేడ్ చేసేందుకు రూ.100 కోట్లతో ప్రణాళికలు సిద్ధమయ్యాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి శిక్షణ డైరెక్టర్ బి.నవ్య తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ అధిక నాణ్యత, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని రూపొందించడంలో తమ ప్రయత్నం దోహదపడుతుందన్నారు. యువత స్వాభావిక సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ మూలస్తంభం వంటిదన్నారు.

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM O.S.1861/2022

Between:
CANARA BANK, Seethammadhara Branch, Visakhapatnam Rep. by its Branch Manager ...Plaintiff
And
Bogapurapu Munu Swamy & Another ...Defendants

SUMMONS

To,
D-1: Bogapurapu Munu Swamy, S/o. (Late) Appa Rao, Aged about 50 years, R/at D.No. 13-9-26/8, P&T Quarters, Dandu Bazar Road, Maharanipeta, Visakhapatnam-530002.

Please take notice that the above-named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **29-12-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **29-12-2023 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
Smt. **P. NAGINI,** Advocate
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE II ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM E.P.162/2021 in O.S.263/2018

Between:
Pasupuleti Venkateswara Rao ...D.Hr/Plaintiff
And
Pollipilli Chinna & Another ...J.Drs/Defendants

NOTICE under Order 21 Rule 64 of CPC

To,
J.Dr No.1 : Pollipilli Chinna, S/o. late Yerrayya, Hindu, aged about 42 years, R/at. D.No.48-3-22, Chakaligedda, Ward No.15, Block No.1, Flat No. G-6, Dwarakanagar, 6th lane, Visakhapatnam.
J.Dr No.2 : Pollipilli Venkata Lakshmi, W/o. Chinna, Hindu, aged about 36 years, Rest-do-

Please take notice that the above named D.Hr/plaintiff filed the above E.P.162/2021 under Order 21 Rule 64 of CPC and the matter stands posted to **04-01-2024** for your appearance. Therefore, you are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **04-01-2024 at 10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, ex-parte as per law.

(By Order of the Hon'ble Court)
V.D.V.N. MURTY, Advocate
Opp. District Court, Visakhapatnam

In the Honourable Court of the Motor Accidents Claims Tribunal - Cum - IVth Additional District Judge (SC ST Court) At Vizianagaram MOP No : 296/2023

Between:
Pitta Appala Reddy is being minor represented by his father and natural Guardian Pitta Sanyasappadu ...Petitioner
And:
K. Sanni Babu & Others .....Respondents

Notiece to Respondent No:2

Viyyapuleti Jeevitha D/o Ramana R/o D/o 31-7-55/8, Kummari Veedhi, Allipuram, Visakhapatnam.

పైన తెలిపిన కేసులో మీకు అనగా Viyyapuleti Jeevitha అనేక పర్యాయములు పై కోర్టువారి నుండి నోటీసులు పంపినను మీరు తీసుకోనందున మీకు నోటీసు నిమిత్తము పై నెంబరు కేసు 21-12-2023 వాయిదా వున్నది. కావున మీరు **తే 21-12-2023దీన ఉదయం గం॥ 10-30ని॥**లకు మీరు ప్రత్యక్షముగా కానీ లేదా మీ యొక్క వకీలు గారి ద్వారా కానీ పై కోర్టువారి ఎదుట హాజరు అయి మీ యొక్క ఆరోపణలు తెలియజేయవలెను. లేని యెడల పై నెంబరు కేసులో మీ పరోక్షమున తీర్మానించబడునని ఈ పత్రిక ద్వారా తెలియజేయుచున్నాము.

M.P. Rao,
Sariki Maheswara Rao,
Advocates, Vizianagaram
Cell: 9492544255

ప్రకటన

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

H.M.O.P. No. 127/2023

Between :
BANDI APPARAO ...Petitioner
and
BANDI NAGAVENI
W/o. Apparao, Aged 32 Years, Housewife, D/o. Kamana Suribabu, D.No. 4-119/34, Giri Prasad Nagar, Sujatha Nagar, Pendurthi, Visakhapatnam, Visakhapatnam District...Respondent

పై నెంబరు పిటీషన్‌లో రెస్పాండెంటునకు పిటీషనర్ ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ రెస్పాండెంటు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా త్రిప్పివేయుచున్నారు. కావున కోర్టువారి అనుమతితో ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా **ది. 07-12-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** శ్రీ కోర్టువారి ఎదుట హాజరు అయ్యి ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల స్వయం గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ తెలియచేసుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించెదరు.

పిల్లా రాజు, అడ్వకేట్
పిఠాపురం.
సెల్: 98668 57216

పిఠాపురం
ది.05-12-2023

IN THE HONOURABLE COURT OF THE VII ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM IA:619/2022 IN OS: 458/2013

Between :
Chettipalli Mangamma and 2 Others **...Petitioner/Plaintiff**
And:
M/s Sthira infra-Projects Pvt Ltd and 52Others **...Defendat/Respondents**

IA Notice

To
32. Gurupudi Venkata Sivarama Pavan Kumar, S/o G.V.Ramana Murthy, aged 24 years, residing at Flat No.402, Sai Nivas, Sathavahana Nagar, Kurmannapalem, Visakhapatnam-530046.
42.Sri.Ashish C Bharktiya, s/o Chhaganial Bharktiya, Hindu aged 31 years, Oce:Business, R/o H.No.10-2-50 8: 51/102, Flat No.102, Krishna Vihar, Road No.3, Street No.7, West Marredpally, Secunderabad-026 T.S

That the Plaintiff filed the above suit and I.A. against you all it is to inform you all that the suit stands posted to **08-12-2023** for your appearance. The Honourable court pleased to issue summon by substitute service by way of paper publication. You are therefore directed to appear **on 08-12-2023 at 10:30 AM** before the honourable court of the VII Additional district judge Visakhapatnam either in person or duly instructed counsel on your behalf, failing which the matter will be decided in your absence.

By court order
Chikati Madhavi Latha (s)
Advocate,
C.B.M. Compound, Visakhapatnam
9440 633 622

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT GAJUWAKA I.P. No.8 / 2023

Between:
Smt. KakiLakshmi Kala . . . Petitioner
And:
1. Mulagapaka Manga
2. Bolli Sai
3. Thinner Kumari
4. Saragada Aruna
5. Kolukuluri Buchi Venkatapathi Raju . . . Respondents

PETITION FILED UNDER SECTION 7 & 10 OF PROVINCIAL INSOLVENCY ACT

I. The Petitioner is :
Smt. Kaki Lakshmi Kala, W/o. Prabhakara Rao, Hindu, aged 33 years, Resideing at D.No. 2-27-43, Mindi, Pedagantyada B.H.P.V.Post, Visakhapatnam -12 Cell : 9652643933, Aadhar Card No. 915603124013

II. The Respondents are:
Munagapaka Manga, W/o. Nookaraju, Hindu, aged 35 years, Resideing at D.No. 2-29-20, Mindi, B.H.P.V.Post, Visakhapatnam.
2. Bolli Sai, S/o. Prasad, Hindu, aged about 22 years, Residing at D.No. 2-26-98, Mindi, B.H.P.V.Post, Pedagantyada, Gajuwaka, Visakhapatnam.
3. Thinner Kumari, W/o. Shankara Rao, Hindu, aged about 45 years, Residing at D.No. 2-26-86, Mindi, B.H.P.V.Post, Pedagantyada, Gajuwaka, Visakhapatnam.
4. Smt. Saragada Aruna, W/o. Saragada Suri Babu, Hindu, aged about 38 years, Residing at D.No. 53-5-151, Chittla Veedhi, Maddilapalem, Visakhapatnam-13
5. Kulakalukuri Butchi Venkatapathi Raju, S/o. Late Gurraju, Hindu, aged about 63 years, Residing at D.No. 2-27-10/1, Mindi, Pedagantyada, B.H.P.V.Post, Visakhapatnam. Cell : 98486 23551 Aadhar No. 779353594262.

NOTICE

The petitioner herein had filed the above petition for declaration of insolvent person agaiinist the respondents herein. The Honourable Court ordered for publication of this notice for appearance of reslpondent in the above I.P.No. 8/23 petition and the matter is posted to **14-12-2023 10-30 A.M.** Therefor you may appear before the Honourable Principal Senior Civil Judge at Gajuwaka either personally or through authorized counsel or otherwise the matter will be adjudicate in due process of law.
Hence this Notice

(By order of the Court)
T.KANTHA RAO
Advocate, Gajuwaka.

అన్నదాత విలవిల

- నిన్నటి వరకూ తీవ్ర దుర్భిక్షం
- నేడు కుండపోత వర్షం
- భీమిలి డివిజన్‌లో 73 ఎకరాల్లో నేలకొరిగిన వరి



ఆనందపురం మండలంలో నేలకొరిగిన వరి పంట

ప్రజాశక్తి- భీమునిపట్నం : కాలం ఏదైనా ప్రకృతి ప్రకోపానికి మొట్ట మొదటిగా నష్టాన్ని చవిచూసేది రైతే. నిన్నటి వరకూ తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. సరిపడా వర్షాలు కురవక చెరువుల్లో, వాగుల్లో చుక్క నీరు చేరలేదు. ఈ ప్రాంత రైతులు పూర్తిగా వర్షాలపైనే ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు. ఈ ఖరీఫ్‌లో వరి నాట్లు వేసిన తర్వాత వర్షాలు పూర్తిగా ఎత్తిపెట్టడంతో సాగు నీటి సమస్య తలెత్తి డివిజన్ పరిధిలోని భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో 446 ఎకరాల్లో వరి పంట పూర్తిగా ఎండిపోయింది. భీమిలి మండలంలో 1307 ఎకరాల్లో, ఆనందపురం మండలంలో 1520 ఎకరాల్లో, పద్మనాభం మండలంలో 6,605 ఎకరాల్లో వరి పంట పూర్తిగా ఎండిపోయింది.

తుపానుతో 73 ఎకరాల్లో నేలకొరిగిన వరి పంట

ప్రస్తుత వర్షాలకు భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో 73.5 ఎకరాల్లో వరి పంట నేల కొరిగింది. భీమిలి మండలంలో 1307 ఎకరాల్లో వరి నాట్లు వేశారు. ఇందులో 20.5 ఎకరాల్లో వరి నేల కొరిగింది. ఆనందపురం మండలంలో 1520 ఎకరాల్లో నాట్లు వేయగా, 48 ఎకరాల్లో నేల కొరిగింది. పద్మనాభం మండలంలో 6605 ఎకరాల్లో నాట్లు వేయగా 15 ఎకరాల్లో నేల కొరిగింది. డివిజన్ పరిధిలో ఈ నెల 5వ తేదీన వర్షం భీమిలి మండలంలో 44.2 మిల్లీ మీటర్లు, ఆనందపురం మండలంలో 37.2 మిల్లీ మీటర్లు, పద్మనాభం మండలంలో 35.2 మిల్లీ మీటర్లు వర్ష పాతం నమోదైంది.

వ్యవసాయ శాఖ అధికారుల పర్యటన

పంటల పరిస్థితిపై వ్యవసాయ శాఖ ఎడి బొడ్డేపల్లి విజయప్రసాద్, భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల ఎఒలతో కలిసి మంగళవారం పలు గ్రామాల్లో పర్యటించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు అవగాహన కల్పించారు. పలు సూచనలు చేశారు.

రక్షణ గోడ నిర్మాణంతో తొలగిన ఇక్కట్లు

ప్రజాశక్తి -తగరపువలస : జివిఎంసి రెండో వార్డు పరిధి గ్రంథాలయం వీధిలో ఉన్న సత్యనారాయణపేట కొండవాలు ప్రాంతంలో ఎట్టకేలకు ఇటీవలే రక్షణ గోడ నిర్మించడంతో కొండవాలు ప్రాంతంలో ఉన్న ప్రజలు ఒకింత ఊపిరి పీల్చుకున్నారు. జివిఎంసి నిధులు రూ.74 లక్షలతో 2023 జనవరి 19న రక్షణ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు పూర్తి చేశారు. రక్షణ గోడ నిర్మాణం చేపట్టకుంటే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఇక్కడున్న ప్రజలు బెంబేలెత్తి ఉండేవారు.

గుర్తుచేసుకుంటున్న చేదు అనుభవాలు

తుపాన్లు వచ్చిన ప్రతి సందర్భంలోనూ ఇక్కడున్న కొండవాలు ప్రాంత ప్రజలు బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదీస్తుంటారు. గతేడాది మే 26న మట్టి పెళ్లలు విరిగి పడడంతో ఆందోళనకు గురైన విషయం విదితమే. అదే ఏడాది సెప్టెంబర్ 8న మరో ఘటన జరిగిన సంగతి తెలిసిందే. హుదూద్ తుపాను అనంతరం కొండ వాలు ప్రాంతంలో కుడివైపు నిర్మించిన చిన్న పాటి రక్షణ గోడ కూలడంతో 4 కుటుంబాలు అర్ధరాత్రి వేళ అక్కడే ఉన్నసామాజిక భవనంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో తల దాచుకున్నారు. ఈ ఘటనలు ఇప్పటికీ కళ్లముందు కదలాడుతూనే ఉన్నాయని కొండవాలు ప్రాంత ప్రజలు మంగళ వారం ప్రజాశక్తి వద్ద వాపోయారు.



సత్యనారాయణపేట కొండవాలు ప్రాంతంలో నిర్మించిన రక్షణ గోడ ఇదే....

చెట్టుకొమ్మ విరిగిపడి తండ్రి, కుమార్తెకు గాయాలు

భీమునిపట్నం : తుపాను నేపథ్యంలో మంగళవారం సాయంత్రం వీచిన గాలికి ద్విచక్రవాహనదారునిపై చెట్టు కొమ్మలు విరిగి పడ్డాయి. అదే సమయంలో ఆ రహదారిలో ప్రయాణిస్తున్న జివిఎంసి రెండో వార్డు పరిధి నమ్మివానిపేటకు చెందిన సూరిబాబు, కుమార్తె సునీతకు గాయాలయ్యాయి. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్న సునీత విధులు ముగించుకున్నాక తండ్రి సూరిబాబుతో కలిసి ద్విచక్రవాహనంపై నమ్మివానిపేటలోని ఇంటికి వెళ్తున్నారు. అప్పుడే వీచిన గాలికి చెట్టు కొమ్మలు విరిగి వీరు వెళ్తున్న వాహనంపై పడ్డాయి. దీంతో వారిద్దరికీ గాయాలయ్యాయి. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వారు చికిత్స పొందుతున్నారు. భీమిలి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న తండ్రి, కుమార్తెను జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము పరామర్శించారు. మంచి వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.



మెట్ల మార్గాన్ని పరిశీలిస్తున్న ఎసిపి శివరామరెడ్డి

దీపోత్సవ బందోబస్తు ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి -పద్మనాభం : అనంతపద్మనాభ స్వామి కొండపై ఈనెల 12వ తేదీన నిర్వహించే దీపోత్సవానికి బందోబస్తు నిమిత్తం పోలీసులు మంగళవారం ఆలయ పరిసరాలను పరిశీలించారు. నార్త్ ఎసిపి ఎం.శివరామరెడ్డి కొండపైకి వెళ్లే మెట్లు మార్గం, ఘాట్ రోడ్డు, కొండ దిగువున ఉన్న కుంతీమాత ఆలయం పరిసరాలను పరిశీలించారు. పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాట్ల నిమిత్తం ఈ పరిశీలన చేపట్టినట్లు స్థానిక సిఐ ఎన్.సన్యాసినాయుడు తెలిపారు.

కేంద్ర పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం మండలం గిడిజాల, శొర్లపాలెం పంచాయతీలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేపట్టారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.రామారావు అధ్యక్షతన జరిగిన సభలో కేంద్ర పథకాలైన గరిబ్ కల్యాణ్ అన్న యోజన, పిఎం అవాస్ యోజన, కిసాన్ సమ్మాన్ నిధి, ఉజ్వల యోజన, అయుష్మాన్ భారత్, విశ్వకర్మ యోజన, జల్ జీవన్ మిషన్, కిసాన్ క్రెడిట్ కార్డులు, జన్ ధన్ యోజన, పిఎం స్వనిధి, నారీ శక్తి వందన్ అధినియమ్, జాతీయ విద్యా విధానం, స్కిల్ ఇండియా మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్‌పై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గిడిజాల గ్రామ సర్పంచ్ షినగం అప్పలరాజు, వైస్ ఎంపిపి పాండ్రంగి శీను, శొర్లపాలెం గ్రామ సర్పంచ్ శొర్ల అప్పలనాయుడు, నాయకులు గుసిడి అప్పలరాజు, పివివి.ప్రసాదరావుపట్నాయక్, మీసాల రాముునాయుడు, కె.రామనాయుడు పాల్గొన్నారు.

రహదారులు జలమయం

బితుకు బితుకుమంటున్న కొండవాలు ప్రాంతాల ప్రజలు



పెదగదిలి కూడలిలో జలమయమైన రహదారులు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆరిలోవ : మిచౌంగ్ తుపాను కారణంగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆరిలోవ పరిసర ప్రాంతాల్లో పలు కూడళ్లు, రహదారులు జలమయమయ్యాయి. బిఆర్‌టిఎస్ రహదారి పెదగదిలి, హనుమంతువాక, చినగదిలి కూడళ్లు పూర్తిగా నీట మునిగాయి. పెదగదిలి నుంచి తోటగరువు ప్రధాన రహదారిలో ఉన్న వంతెన పూర్తిగా జలమయమైంది. సోమవారం అర్ధరాత్రి నుంచి ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు హనుమంతువాక నుంచి దీనదయాల్‌పురం వరకు, బిఎన్ఆర్‌నగర్, ఆదర్శనగర్ కొండవాలు ప్రాంతాల ప్రజలు బితుకు బితుకుమని గడుపుతున్నారు. ఇప్పటివరకు ఎటువంటి ప్రమాదాలు జరగకపోయినా గతంలో జరిగిన ప్రమాదాలను గుర్తుచేసుకొని కొండవాలు ప్రాంతాల ప్రజలు హడలిపోతున్నారు. కొండచరియలు విరిగి ఎప్పుడు ఏ బండరాయి ఇళ్లమీద పడతుందోనని నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. హనుమంతువాక నుంచి దీనదయాల్‌పురం వరకు గల దేవస్థానం భూముల్లో నివాసముండే ప్రజలు చాల మంది రేకుల షెడ్లలోనే నివాసముంటున్నారు. శాశ్వత కట్టడాలు నిర్మించుకునేందుకు అడ్డంకులు ఉండటంతో తీవ్ర రేకుల షెడ్లలోనే గడుపుతూ ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో తమ నివాసాలు ఎక్కడ కూలిపోతాయోనని భయ పడుతున్నారు. దేవస్థానం భూముల్లో శాశ్వత కట్టడాలకు అడ్డంకులు తొలగించాలని స్థానికులు కోరుకుంటున్నారు.

నక్కపల్లి : ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి నక్కపల్లి మండలంలోని రోడ్లు జలమయమయ్యాయి. ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండిపోయింది. చెరువులు ,బావుల్లోకి కొస్త వర్షపు నీరు వచ్చి చేరింది.

మంగళవీధి రోడ్డు జలమయం

సీతమ్మధార : తుపానుతో కురుస్తున్న వర్షాలకు జివిఎంసి 26వ వార్డు పరిధి మంగళవీధి రోడ్డు చెరువును తలపించింది. దీంతో ఆ రోడ్డులో ప్రయాణించే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అధికారులు లోతట్టు ప్రాంతాలను గుర్తించి సమస్యను పరిష్కరించాలని వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

నిర్మానుష్యం

ప్రజాశక్తి -పద్మనాభం : రెండు రోజులు పాటు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో నిత్యం రద్దీగా ఉండే రహదారులు నిర్మానుష్యంగా మారాయి. మండలం మొత్తంమీద సోమ, మంగళవారాల్లో రోజంతా వర్షం కురవడంతో అందరూ ఇళ్లలోనే ఉండిపోయారు. దీంతో రోడ్డుపై వాహనాల రాకపోకలు పూర్తిగా తగ్గిపోయాయి. విజయనగరం నుంచి సింహాచలం వెళ్లే వాహనాలు పద్మనాభం మీదుగా తిరుగుతుంటాయి. బస్సులు, ఆటోలు, ద్విచక్రవాహనాలు, కార్లు, టాటా ఏసి వాహనాలు, లారీలు మిల్క్ ట్యాంకర్లు, పార్సిల్ సర్వీసులు తదితర వాహనాలతో రోడ్డు నిత్యమూ ఖాళీ లేకుండా ఉండేది. రెండు రోజులు పాటు కురిసిన వర్షానికి వాహనాలు గప్‌చుప్‌గా మారాయి. వర్షం పడుతున్నా ఎక్కువగా గాలి లేకపోవడంతో రైతాంగం ఊపిరి పీల్చుకుంది. మద్ది, విశెపాలెం, బాందేవపురం, గంధవరం, అనంతవరం, కొవ్వాడ, పద్మనాభం, కృష్ణాపురం, పొట్నూరు, రెడ్డిపల్లి, తునివలస గ్రామాల్లో ఎక్కువ శాతం కోతలు పూర్తయ్యాయి. పంటను కుప్పలుగా వేశారు. గాలి ఎక్కువైతే కుప్పలు ఎగిరిపోతాయని రైతులు భయాందోళన చెందారు. ఈ తుపానుకు గాలి ఎక్కువగా లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.



వాహనాలు తిరగక నిర్మానుష్యమైన రోడ్డు

గంగవరం పోర్టు వాహనాలతో ఇబ్బందులపై వినతి

ప్రజాశక్తి -గాజువాక : గంగవరం పోర్టు వాహనాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరిస్తూ వార్డు, నివాస్, జన విజ్ఞాన వేదిక నాయకులు మంగళవారం గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. గంగవరం పోర్టు, స్టీల్‌ప్లాంట్ నుంచి భారీ వాహనాలు వై.జంక్షన్, జగ్గు జంక్షన్ మీదుగా రాకపోకలు సాగిస్తున్నాయని తెలిపారు. ఈ భారీ వాహనాలు దుమ్ము, ధూళి, రసాయనాలను వెదజల్లుతూ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం, కోర్టుల సముదాయం, జివిఎంసి జోనల్ కార్యాలయం, మండల రెవెన్యూ ఆఫీసు, తదితర ప్రభుత్వ కార్యాలయాల మీదుగా నగరానికి చేరుతున్నాయని వివరించారు. దీనివల్ల 71, 72, 76 వార్డుల కాలనీల్లో ప్రజల ఆహార పదార్థాలు, మంచి నీరు కలుషితమవుతున్నాయని తెలిపారు. చిన్న వాహనదారులు, పాదచారులు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని వివరించారు. అక్టోబర్ నెలలో 76వ వార్డు గోపాల్‌రెడ్డి నగర్‌కు చెందిన ఓ మహిళ ఈ భారీ వాహనాల ప్రమాదంతో మృతిచెందిన విషయాన్ని గుర్తుచేశారు. గతంలో కూడా ప్రమాదాల్లో పలువురు మృతి చెందారని వివరించారు. ప్రజల ఆరోగ్యం, ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని ఈ భారీ వాహనాలను దారి మళ్లించాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే నాగిరెడ్డి స్పందిస్తూ భారీ వాహనాలను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా మళ్లించేందుకు త్వరలో చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో వాయిస్ ఆఫ్ గాజువాక నాయకులు చిక్కా సత్యనారాయణ, బి.త్రినాధ్‌స్వామి, హేమంత్, వార్డు నివాస్ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రమేష్ కుమార్, నాయకులు కె.కిరీటం, జన విజ్ఞాన వేదిక విశాఖ జిల్లా అధ్యక్షులు ఎస్‌వికె.పరశురాం తదితరులు ఉన్నారు.


ఎమ్మెల్యే నాగిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు


ఆనందపురం కూడలిలో నిరుపయోగంగా ఉన్న హైవే పార్కు

నిరుపయోగంగా ఆనందపురం హైవే పార్కు

ప్రజాశక్తి -ఆనందపురం: ఆనందపురం కూడలిలోని హైవే పార్కు నిరుపయోగంగా ఉంది. రోడ్డు విస్తరణలో భాగంగా నేషనల్ హైవే అధికారులు కొత్త రోడ్డుతో పాటు పార్కులను కూడా ఏర్పాటుచేశారు. కానీ ఆనందపురం మండలం వేములవలస జంక్షన్‌లో ఉన్న పార్కును గాలికి వదిలేశారు. ఈ పార్కులో పిచ్చి మొక్కలతో పాటు చెత్త చెదారం నిండిపోయింది. పార్కు చుట్టూ ఇనుప రాడ్లు అమర్చి వదిలేశారు. నిత్యం వందలాదిమంది వ్యాపారస్తులు, రైతులు, ఉద్యోగస్తులు ప్రతిరోజు ఈ జంక్షన్ ద్వారానే ప్రయాణాలు సాగిస్తుంటారు. పార్కును అభివృద్ధి చేస్తే మంచి వాతావరణంతో పాటు ప్రయాణికులు, వ్యాపారస్తులు సేద తీరడానికి అవకాశం ఉంటుంది. ఈ పార్కును అభివృద్ధి చేయాలని పలువురు కోరుతున్నారు.


అతిథులను సత్కరిస్తున్న గీతం ప్రతినిధులు

దవడ శస్త్ర చికిత్సపై 'గీతం'లో వర్క్‌షాప్

ప్రజాశక్తి -మధురవాడ : దవడలలో ఏర్పడే లోపాలను సవరించడానికి దంత వైద్యంలో ఓరల్, మాక్సిల్లో ఫేషియల్ శస్త్ర చికిత్సా నిపుణులు అరుదుగా నిర్వహించే ఆర్థోగ్నాంథిక్ (దవడల శస్త్ర చికిత్స) సర్జరీపై గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రిలో మంగళవారం ప్రత్యేక వర్క్‌షాపు నిర్వహించారు. ప్రముఖ ఓరల్, మాక్సిల్లో ఫేషియల్ శస్త్ర చికిత్సా నిపుణుడు డాక్టర్ ఎమ్.వీరబాహు ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యక్షంగా రోగికి శస్త్ర చికిత్సను నిర్వహిస్తూ దంతవైద్యులకు నైపుణ్య శిక్షణ ఇచ్చారు. గీతం దంత కళాశాల ఆసుపత్రి ప్రిన్సిపల్ డాక్టర్ డి.సీతారామరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గీతం ఓరల్ సర్జరీ విభాగం అధిపతి డాక్టర్ ఎన్‌వి.సత్యభూషణ్ తదితరులు ప్రసంగించారు. గీతంతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ దంత కళాశాలలు, ఆసుపత్రుల నుంచి వైద్యులు ఈ వర్క్‌షాపునకు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.



కంటి అద్దాలను పంపిణీచేస్తున్న వాసు తదితరులు

కళ్లద్దాల పంపిణీ

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి 65వ వార్డు పరిధి వాంబేకాలనీలో సెప్టెంబర్ 9వ తేదీన గీతం మెడికల్ కాలేజీ సౌజన్యంతో నిర్వహించిన మెడికల్ క్యాంపులో కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో 40 మందికి కంటి అద్దాలను వార్డు టిడిపి అధ్యక్షులు రట్టి వాసు ఆధ్వర్యాన మంగళవారం ఉచితంగా పంపిణీచేశారు. ఈ సందర్భంగా రట్టి వాసు మాట్లాడుతూ, పేదలకు ఖరీదైన వైద్యం అందాలని, మానవసేవే మాధవసేవ అంటూ గీతం విద్యా సంస్థల అధినేత ముతుకుమిల్లి భరత్, విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంగక్రిష్ణ, పోతిన వెంకటేశ్వరరావు, కంచిపాటి అప్పలరాజు, రట్టి సంతోష్, శుక్లా కామేశ్వరరావు, కులపాక సతీష్, బోసర శాంతి పాల్గొన్నారు.

ఘనంగా 'మిలీనియం సాఫ్ట్‌వేర్' వార్షికోత్సవం


కేక్ కట్ చేస్తున్న మిలీనియం సాఫ్ట్‌వేర్ యాజమాన్య ప్రతినిధులు

ప్రజాశక్తి-సీతమ్మధార : మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ 24వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. యాజమాన్య ప్రతినిధులు కేకు కట్ చేసి సిబ్బందికి పంపిణీ చేశారు. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన మ్యాట్ (మిలీనియం ఆప్టిట్యూడ్ టెస్ట్-2023) మెరిటోరియస్ స్కాలర్‌షిప్ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థుల వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వి.రవికుమార్ మాట్లాడుతూ, మెరిటోరియస్ స్కాలర్‌షిప్ పరీక్షకు 2562 మంది హాజరైతే 1000 మంది విజయం సాధించినట్లు తెలిపారు. మొదటి 5 మంది విద్యార్థులకు సంస్థ ప్రకటించిన రీతిలో బహుమతులు అందిస్తామని చెప్పారు. మొదటి ర్యాంకర్ సి.హెచ్.మనోజ్ (గీతం యూనివర్సిటీ)కు రూ.50 వేలు, రెండో ర్యాంకు సాధించిన జివిఎస్ఎస్.మధులిత (ఆంధ్రా యూనివర్సిటీ)కు ల్యాప్‌టాప్, మూడో స్థానంలో నిలిచిన ఆర్.అర్జునరావు (శ్రీ బాలాజీ డిగ్రీ కాలేజీ)కు ట్యాబ్, నాలుగో ర్యాంకర్ వి.అమృతభాయ (సితం కాలేజీ)కు వాచ్, ఐదో స్థానంలో నిలిచిన ఎన్.సంతోష్ కుమార్ (శ్రీ బాలాజీ డిగ్రీ కాలేజీ)కు బ్యాగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. 6 నుంచి 500 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్‌తో పాటు ఆయా కోర్సుల్లో 35 శాతం ఫీజు రాయితీ ఇస్తామన్నారు. 500 నుంచి 1000 ర్యాంకులు సాధించిన వారికి 25శాతం ఫీజు రాయితీ వర్తిస్తుందని వివరించారు. మెరిటోరియస్ స్కాలర్‌షిప్ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులను ఏపీ ప్రభుత్వ సలహాదారుడు (స్కిల్ ట్రైనింగ్, జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

డంపింగ్‌యార్డులో చెత్త తొలగింపు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి -గాజువాక : రామచంద్రనగర్‌లోని డంపింగ్ యార్డును ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేస్తున్నారు. 'ప్రజల ప్రాణాలతో చెలగాటం' శీర్షికన ఈ నెల ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి జివిఎంసి అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ స్పందించారు. ఎప్పటికప్పుడు ఈ డంపింగ్‌యార్డు నుంచి చెత్తను తరలింపజేస్తున్నారు.


నాడు : చెత్తతో నిండిపోయిన డంపింగ్‌యార్డు



నేడు : చెత్తను తొలగించడంతో శుభ్రంగా ఉన్న డంపింగ్ యార్డు

గాజువాకలో న్యాయవాదులు విధుల బహిష్కరణ

ప్రజాశక్తి -గాజువాక : ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల చట్టం – 2023కు వ్యతిరేకంగా గాజువాక బార్ అసోసియేషన్ అధ్యక్షులు కెవి.స్వామి ఆధ్వర్యాన కోర్టు విధులను మంగళవారం న్యాయవాదులు బహిష్కరించారు. అనంతరం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కెవి.స్వామి మాట్లాడుతూ, ప్రభుత్వం చేసిన ఈ చట్టం రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకమని, దీని వల్ల ప్రజలు నష్టపోతారని, తక్షణమే దీన్ని రద్దుచేయాలని కోరారు. ఈ చట్టాన్ని రద్దు చేసేంతవరకు న్యాయవాదులు ఈ పోరాటం కొనసాగిస్తారని తెలిపారు. జెఎసి సూచన మేరకు భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి బివిఎం.కృష్ణ, కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాది జి.చిరంజీవి, బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.



విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

10న మానవహక్కులపై సినిమా ప్రదర్శన

ప్రజాశక్తి-సీతమ్మధార : ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మానవ హక్కుల అంశంపై రూపొందించిన ఇంగ్లీష్ సినిమా విజిల్ బ్లోయర్‌ను తెలుగులో ఈ నెల 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు విశాఖ పౌర గ్రంథాలయంలో ప్రదర్శించనున్నట్లు వైజాగ్ ఫిలిం సొసైటీ గౌరవ కార్యదర్శి నరవ ప్రకాశరావు తెలిపారు. ఈ సినిమాను ఉచితంగా తిలకించవచ్చుని, ఈ అవకాశాన్ని విశాఖ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 9032477463 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

'ఉత్తరం'లో గ్రీవెన్స్

ప్రజాశక్తి-సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు వైసిపి సమన్వయకర్త కెకె.రాజు మంగళవారం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు వచ్చి సమస్యలతో కూడిన వినతిపత్రాలను కెకె.రాజుకు అందించారు. వినతిపత్రాలను పరిశీలించిన కెకె.రాజు అధికారులతో మాట్లాడి కొన్నింటిని వెంటనే పరిష్కరించారు. మరికొన్నింటిని అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఫిర్యాదులపై అలసత్వం వహిస్తే చర్యలు : సిపి

ప్రజాశక్తి-సీతమ్మధార : పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల పట్ల అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని నగర పోలీసు కమిషనర్ ఎ.రవిశంకర్ హెచ్చరించారు. నగరంలోని ద్వారకా పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం ఆయన సందర్శించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పరిశుభ్రత పట్ల, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదారులతో ఎలా మాట్లాడాలన్న దానిపై పలు సూచనలు చేశారు. స్టేషన్‌కు వచ్చే ప్రజల పట్ల గౌరవప్రదంగా మెలగాలని చెప్పారు. అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎసిపి మూర్తి, నాలుగో పట్టణ సిఐ ఎస్.విజయకుమార్, ఎస్ఐ ప్రమీల, ద్వారకా పోలీస్ స్టేషన్ ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

తాగి వాహనం నడిపిన వారికి జరిమానా

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన 121 మందిని స్థానిక 15వ అదనపు ఎంఎం కోర్టులో ట్రాఫిక్ పోలీసులు మంగళవారం హాజరుపరచగా కోర్టు ఒక్కొక్కరికి రూ.1,000 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ సిహెచ్.చిరంజీవిరావు తెలిపారు. జరిమానాతో పాటు కమ్యూనిటీ సర్వీస్ కింద బీచ్ రోడ్డులో ఉన్న కోకొనట్ పార్క్, సెయింట్ ఆన్స్ హైస్కూల్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేయించారు.

నీట మునిగిన పంటలు

- తడిసి ముద్దయిన వరి పనులు
- గాలులకు నేలకొరిగిన వైనం
- మొలకలెత్తుతాయని ఆందోళనలో రైతులు
- ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూపు

మిచౌంగ్ తుపాన్ కారణంగా సోమ, మంగళవారాల్లో కురిసిన భారీ వర్షాలకు జిల్లాలోని వరి పంటలు నీట మునిగాయి. ఈదురు గాలులకు వరి పంట నేలమట్టం కాగా, కోసి మడుల్లో ఆరబెట్టిన వరి పనులు తడిసి ముద్దయ్యాయి. మడుల్లో పెట్టిన కుప్పలు సైతం తడిసిపోయే పరిస్థితి నెలకొంది. తడిసిన వరి ధాన్యం మొలకలెత్తే ప్రమాదముందని రైతులు ఆందోళన చెందుతున్నారు.



నీట మునిగిన వరి పనలను ఒడ్డుకు తీసుకెళ్తున్న వృద్ధ రైతు

ప్రజాశక్తి -అనకాపల్లి

తుఫాను వల్ల మండలంలో సోమవారం 10 మిల్లీ మీటర్ల వర్షం కురవగా, మంగళవారం నాటికి 77 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షానికి ఈదురుగాలు తోడు కావడంతో వరి పంట మొత్తం నేలమట్టమైంది. ఇప్పటికే వరి పంట కోసి మడులపై ఆరబెట్టిన పనలు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. మండలంలోని అనకాపల్లి ఆవకండం, బగులవాడ, మార్టూరు, దిబ్బపాలెం, సీతానగరం, తగరంపూడి, కూండ్రం, కుంచంగి, తుమ్మపాల, శంకరం, రేబాక, వెంకుపాలెం, చింత నిప్పుల అగ్రహారం తదితర గ్రామాల్లో వందలాది ఎకరాల్లో వరి చేను పూర్తిగా నీట మునిగింది. ఇదే తరహాలో మరో రోజు వర్షం కురిస్తే తమ పంటలు పూర్తిగా నష్టపోతామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణ సహాయక చర్యలు చేపట్టి తమను ఆదుకోవాలని, నష్ట పరిహారం అందించాలని కోరుతున్నారు.

బుచ్చయ్యపేట : మండలంలో ఎడతెరిపి లేకుండా మంగళవారం ఉదయం నుండి భారీ వర్షం కురిసింది. దీంతో వడ్డాది, చిన్నప్పన్నపాలెం, పోలేపల్లి, మంగళాపురం విజయరామరాజుపేట, బంగారుమెట్ట తదితర గ్రామాల్లో వరి, చెరకు, అరటి తదితర పంటలు నీటి మునిగాయి. చిన్నప్పన్నపాలెం, వడ్డాది తదితర గ్రామాల్లో 100 ఎకరాలకు పైగా కోసిన వరి పంట పొలాల్లోనే ఉండిపోయింది. దొండా నారాయణమూర్తికి చెందిన వరి పంట 8 ఎకరాలు, దండ కన్నయ్య దొర మూడు ఎకరాలు, కొల్లివలస అప్పారావు రెండెకరాలు, బత్తుల ఈశ్వరరావు రెండెకరాలు, సకల ఈశ్వరరావు రెండెకరాలు, సకల



దేవరాపల్లిలో నేలకొరిగిన వరి చేను పైకి లేపి కడుతున్న రైతులు

లావరాజు, తాతబాబు, రాజబాబు నాలుగెకరాల్లో కోసిన పంట నీటమునిగింది.

కె.కోటపాడు : మండలంలో మంగళవారం కుండపోత వర్షం కురిసింది. తెల్లవారుజాము నుంచి ఎడతెరపు లేకుండా వర్షం కురవడంతో పొలాల్లోని వరి పంటలు పూర్తిగా నీట మునిగాయి. వ్యవసాయ అధికారుల హెచ్చరికలతో ఎక్కడికక్కడ మడుల్లోనే చిన్నచిన్న కుప్పలుగా పెట్టగా, భారీ వర్షం కారణంగా మడుల్లో నీరు చేరడంతో పెట్టిన కుప్పలు కూడా నీట మునిగాయి. ఇంక కోత కోయ్య కుండా ఉన్న వరి పంట ఈదురు గాలుల వలన పూర్తిగా నేలమట్టమైంది. వరి కంకులు నీటిలో మునిగిపోవడంతో మొలకలెత్తే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అనేక ఇబ్బందులు పడి అప్పులు చేసి పంటను పండించగా చేతికి వచ్చే సమయంలో తుఫాన్ రైతును నీట ముంచిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు పాడైన పంటలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిహారం చెల్లించాలని కోరుతున్నారు.

కశింకోట : వర్షానికి మండలంలో వరి, చెరుకు పంటలు దెబ్బతిన్నాయి. గాలులకు వరి, చెరుకు పంటలు నెలకొరిగాయి. చెరుకు క్రషర్ వద్ద నిల్వ వున్న చెరుకు రసము రాదుని, ఆడిన్ చేరుకు రసం పులుసు పోయ బెల్లం రాదని రైతులు ఆందోళన చెందుతున్నారు.

అచ్యుతాపురం : మండలంలో పల్లపు ప్రాంతాలైన జగ్గన్నపేట, కాజీపాలెం, పెదపాడు, తిమ్మరాజుపేట, హరిపాలెం, ఎర్రవరం, అందాలపల్లి, కొండకర్ల గ్రామాలలో వరి పంట వర్షానికి నేలకొరిగింది. రైతన్నలు పంటను చూసి దిగులు చెందుతున్నారు. ఇప్పటికైనా వర్షం ఆగితే తడిసిన పంటను దక్కించుకోవడానికి



కోటవురట్లలో నేలకొరిగి నీట మునిగిన వరి పంట

అవకాశం ఉంటుందన్న రైతులు అంటున్నారు. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో పశుగ్రాసం సమస్య ఏర్పడిందని పాడి రైతులు తెలిపారు.

దేవరాపల్లి : తుఫాను ప్రభావంతో వీచిన ఈదురుగాలులతో మండలంలోని పలు ప్రాంతాల్లో వరి పంట నేలకొరిగింది. చాలా వరకు కోసిన వరి పంట మడిల్లో కుప్పలుగా పెట్టినా, భారీ వర్షం కారణంగా మడుల్లో నీరు చేరింది.

కోటవురట్ల : తుఫాన్ ప్రభావంతో మండలవ్యాప్తంగా అతి భారీ వర్షాలు కురిశాయి, దీంతో ఆరుగాలం పండించిన పంట నేలమట్టమైంది. పలు గ్రామాల్లోని వరి పంట కోత దశకు చేరుకున్న వరి పంట నేలకొరిగింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి మండల పరిషత్ కార్యాలయంలోకి వర్షపు నీరు చొరబడింది.



నేలకొరిగిన పంటలో కాలువ తవ్వుతున్న రైతు

మండలంలో సోమవారం 30 మిల్లీమీటర్లు, మంగళవారం 114 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎడతెరిపిలేని వర్షం కురిసి కురియడంతో జనజీవనం స్తంభించింది, జల్లూరు వంతెనపై ప్రయాణానికి జనం భయపడ్డారు. వంతెన పై గోతుల్లో నీరు నిల్వ ఉండడంతో వాహనాలు అదుపుతప్పే పరిస్థితి ఉంది.

నక్కపల్లి : మిచౌంగ్ తుఫాన్ అన్నదాతకు తీవ్ర నష్టం మిగిల్చింది. తుఫాన్ ప్రభావంతో మంగళవారం మండలంలో భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి రోడ్లు, పొలాలు జలమయమయ్యాయి. సుమారుగా 300 నుండి 400 ఎకరాల్లో కోత దశకు చేరుకున్న వరి నేలకొరిగింది. సుమారుగా 50 ఎకరాల్లో కోత కోసిన వరి పనల మీద తడిసి ముద్దయింది. కోత దశలో ఉన్న వరి వర్షార్పణం కావడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అప్పులు చేసిన పెట్టుబడులు పెట్టిన రైతులు అప్పులు ఊబిలో మునిగారు.

మాకవరపాలెం : వీడకుండా కురిసిన వర్షాలతో ఆరుగాలం శ్రమించి, చేతికి అందొచ్చే దశలో వరిపైర్లు నీటమునగడంతో రైతుల ఆవేదన చెందుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్లో ఆదిలో వర్షాభావం వల్ల సాగునీటికి ఇబ్బందులుపడుతూ, భారీగాపెట్టుబడులు పెట్టి అష్టకష్టాల కోర్చి పండించిన పంటలు, ఇలా చివర దశలు గంగపాలు కావడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

గొలుగొండ : కోతల కోసి కళ్లానికి చేర్చేలోపే తుఫాను ముంచుకు రావడంతో వరిపైర్లు తడసి పాడయ్యాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. అమ్మపేట గ్రామంలో సుమారు 5 ఎకరాలు పంట నీట మునిగిపోయిందని బాధిత రైతు లబోదిబోమంటున్నాడు. మండలం మొత్తం మీద 50 ఎకరాల్లో వరి పంట నీట మునిగగా, 50 ఎకరాల్లో పంట చేను నేలమట్టం అయిందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఆనందపురం : మిచౌంగ్ తుఫానుతో చేతికి అందివచ్చే దశలో ఉన్న వరిపైర్లుకు తీవ్రనష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. వీడకుండా కురుస్తున్న వర్షానికి, ఈదురు గాలులకు పొలాల్లో తడిసిన వచి పంట బరువెక్కి, నేలవాలిపోయిందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని బోని, గొట్టిపల్లి, కుశలవాడ, ముచ్చర్ల, సీర్లపాలెం, ముకుందపురం, పొడుగుపాలెం, ఆనందపురం, చందక, బీపీ కల్లాలు, పెద్దిపాలెం తదితర గ్రామాల్లో కోత దశలో ఉన్న వరి చేను నేలకొరిగి నీటిలో మునిగింది. బోని గ్రామంలో కల్లాలలో, పొలాల్లో ఉన్న ధాన్యాన్ని తార్పాలతో కప్పడంతో తార్పాలపై నీరు చేరింది. వర్షాభావ పరిస్థితుల్లో అతికష్టం మీద పండించిన వరిపంట ఇప్పుడు మిచౌంగ్ తుఫాను దెబ్బకు గంగపాలు కానున్నదని రైతులు బోరున విలపిస్తున్నారు.



సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ రవి, జెసి జాహ్నవి తదితరులు

తుపాను ఇబ్బందులపై దృష్టి పెట్టాలి

- జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

ప్రజాశక్తి-అనకాపల్లి

తుఫాన్ సమయంలో ఏర్పడే ఇబ్బందులపై దృష్టి సారించాలని, ప్రజలందరికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. తుఫాను ముందస్తు సహాయక చర్యలపై మంగళవారం జిల్లాలోని తహశీల్దార్లు, ఎంపిడీవోలు, పోలీసు అధికారులతో వెబెక్స్ నిర్వహించారు. జిల్లాలో చేపట్టవలసిన ముందస్తు జాగ్రత్తలపై ఆయన అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పాతబడిన, పటిష్టంగా లేని గృహాలను గుర్తించి నివాసితులను సురక్షిత ప్రాంతాలకు, లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారిని తుఫాను శిబిరాలకు తరలించాలని సూచించారు. శిబిరాలలో తాగునీరు, ఆహారం, అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ఎస్పి కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ పోలీసు అధికారులు జిల్లా యంత్రాంగానికి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, సిపిఓ జి.రామారావు, అన్ని మండలాల అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం మొలకెత్తకుండా చర్యలు

ప్రజాశక్తి-నక్కపల్లి

తుఫాన్ ప్రభావంగా కురిసిన వర్షానికి తడిసిన ధాన్యం మొలకెత్తకుండా రైతులు చర్యలు చేపట్టాలని వ్యవసాయాధికారి ఉమా ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆర్బికె సిబ్బంది ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్ర పర్యటన చేసారు. వర్షానికి,గాలికి నేలకొరిగిన పొట్ట దశలో ఉన్న వరిపైరును, పొలాల్లో తడిసిపోయిన కోసిన వరి పనలను పరిశీలించారు. తడిసిపోయిన వరి పనులను ఎత్తైన ప్రదేశంలో వేసుకోవాలని రైతులకు సూచించారు. పొలాల్లో కోయని వరిపైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. తడిసి పోయిన పనలను కుప్ప వేసుకున్నప్పుడు ధాన్యం మొలకెత్తకుండా ఎకరానికి 25 కేజీలు ఉప్పు జల్లుకోవాలని, పొలంలో పనలు మీద ధాన్యం మొలకెత్తకుండా 5 శాతం ఉప్పు ద్రావణాన్ని పిచికారి చేసుకోవాలని సూచించారు.

కొత్తకోట : రావికమతం మండలంలో వివిధ గ్రామాలలో 23 హెక్టార్ల లలో వరి పైరు నేలకొరిగిందని వ్యవసాయ అధికారిణి రూప తెలిపారు. తుఫాన్ ప్రభావంతో వీచిన ఈదురు గాలులకు గుడ్డిప, గుడివాడ, కొమిర తదితర గ్రామాల్లో వరి పైరు నేలకొరిగిందన్నారు . దీనిపై నుంచి వర్షపు నీరు పారడంతో పైరుకు నష్టం కలిగిందన్నారు.. వర్షాలు తెరిపినిచ్చిన వెంటనే ధాన్యం మొలకెత్తకుండా, నాణ్యత చెడకుండా ఉండేందుకు ఎకరానికి 20 కిలోల ఉప్పు ద్రావణం చల్లు కోవాలని సూచించారు. అవకాశం ఉన్న చోట పొలం గట్టు నరికి పైరుపై చేరిన నీటిని మళ్లించాలని సూచించారు మంగళవారం సాయంత్రం వరకు మండలంలో 53 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందన్నారు.

దేవరాపల్లి : తుఫాను నేపథ్యంలో రైతులు తమ పంటలను ఎలా సంరక్షించుకోవాలో తెలియజేయడానికి మండల వ్యవసాయ అధికారి ఎల్ వై కాంతమ్మ, వ్యవసాయ విస్తరణాధికారి ఎస్. కిరణ్ కుమార్ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం పర్యటించి పంట పొలాలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కాంతమ్మ మాట్లాడుతూ పొలాల్లో వరికుప్పల మీద ఏదైనా టార్పాలిన్ కప్పి గాలికి ఎగిరిపోకుండా బరువైన రాయి పెట్టాలని సూచించారు. మడుల్లో కాల్వలు తీసి వర్షపు నీరు బయటకు వెళ్లేలా చూడాలన్నారు. పొలాల్లో పెట్టిన వరికుప్పల్లో ఎక్కడైనా మొలక వచ్చినట్లు కనిపిస్తే ఆ కుప్పలపై 10 కేజీల కళ్ళుప్పు, 20 కేజీల ఊక కలిపి వరి కుప్పలు మీద చల్లాలని రైతులకు సూచించారు. ఈదురుగాలులకు పడిపోయిన వరి చేను నిలబెట్టాలన్నారు.

బుచ్చయ్యపేట : తుఫాన్ నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల ఇన్ఛార్జి తహశీల్దారు అరుణ్ చంద్ర సూచించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుఫాను నేపథ్యంలో అధికారుల అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎటువంటి సహాయ సహకారాలు అవసరమైనా అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



వడ్డాదిలో నీటి మునిగిన కోసిన వరి పనలు



తడిసిన వరి పనులను పరిశీలిస్తున్న ఆర్బికె సిబ్బంది



బోనిలో ధాన్యాన్ని రక్షించుకునే పనుల్లో రైతులు

నష్టపోయిన వరి పంటకు

ఎకరాకు రూ.30 వేలు చెల్లించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

మిచౌంగ్ తుపాను ప్రభావంతో గాలులు, వర్షాలు వల్ల తడిసిపోయి వరి పంట నష్టపోతున్న రైతులకు ఎకరానికి రూ.30 వేలు చెల్లించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని టిడిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక వైపు కరువు, మరోవైపు అకాల తుపాను వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తుపాను సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరి పంట గాలులకు నేలమట్టం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. నష్ట నివారణకు యుద్ద ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సముద్రం అల్లకల్లోలంగా మారడంతో పూడిమడక, రాంబిల్లి, రేవు పోలవరం, రాజయ్యపేట తీర ప్రాంతాల్లో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి తగిన సహాయక చర్యలు తీసుకోవాలని నాగ జగదీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో తెలుగు రైతు నాయకులు గల్లవిల్లి శ్రీమూర్తి, ఉగ్గిన రమణమూర్తి, గొంతిన శ్రీనివాసరావు, గోకివాడ లోవకృష్ణ, అక్కిరెడ్డి రమణబాబు, పేరపు కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం

ప్రజాశక్తి-దేవరపల్లి : తుపాను ప్రభావంతో వీచిన ఈదురుగాలులతో మండలంలో విద్యుత్తు సరఫరాకు దఫదఫాలుగా అంతరాయం ఏర్పడింది. ఎ.కొత్తపల్లి పంచాయతీలో సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం సాయంత్రం వరకు విద్యుత్ లేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. ఇన్వెర్టర్లు కూడా పనిచేయక పోవటంతో విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వ పరిశీలకులు డాక్టర్ అనురాధ, ఎంపిపి గొర్లి సూరిబాబు అన్నారు. జన జాతీయ గౌరవ దినోత్సవం 2023-వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమం మంగళవారం మండలంలోని కోడూరు గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. ఆయా శాఖల అధికారులు ప్రజలతో మమేకమై వివరాలను తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హేమంత్, ఎంపీడీవో నరసింహారావు, ఈవోపీఆర్డీ ధర్మారావు, శంకరం సర్పంచ్ సేనాపతి లక్ష్మీ శ్రీనివాస్, తుమ్మపాల పీహెచ్సీ డాక్టర్లు, ఏపీవో, ఎసిడిపిఒ, వ్యవసాయ అధికారులు, అన్ని శాఖల మండల అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి

ప్రజాశక్తి- అచ్యుతాపురం

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని వైఎస్ఆర్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దేశ శెట్టి శంకర్రావు అన్నారు. ఏపికి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో మంగళవారం చేపట్టారు. వైసిపి జెండాను ఆవిష్కరించారు. గ్రామానికి చేసిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకుడు కోన బుజ్జి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పిన్నమరాజు వాసు, సరగడము జగ్గారావు, సరగడం రాము, ఐతంశెట్టి నాగ జగ్గారావు, గృహసారథులు వాలంటీర్లు పాల్గొన్నారు.



వైసిపి జెండాను ఆవిష్కరిస్తున్న ఆ పార్టీ నాయకులు

లాభాల బాటలో చౌడువాడ పిఏసిఎస్

- ప్రభుత్వ బ్యాంకుల కంటే తక్కువ వడ్డీకి రుణాలు

- రైతులకు ఎరువుల సరఫరా, ధాన్యం కొనుగోలు


ప్రజాశక్తి- కె.కోటపాడు

మండలంలోని చౌడువాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్) లాభాల బాటలో పయనిస్తోంది. రైతులకు ఎల్లవేళల తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తున్నారు. చౌడువాడ పిఏసిఎస్‌ను 1977వ సంవత్సరంలో ప్రారంభించారు. నాటి నుంచి నూతన భవనం నిర్మించుకునే వరకు అద్దె భవనాల్లోనే సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహించారు. మూడేళ్ల క్రితం ఈ సొసైటీకి సొంత భవనం నిర్మించారు. ఈ సొసైటీలో చౌడువాడ, గరుగుబిల్లి, మల్లంపాలెం, పైడంపేట, గుల్లేపల్లి, గొండుపాలెం తదితర గ్రామాల రైతులు, ఖాతాదారులు సభ్యత్వం కలిగి ఉన్నారు. 2,800 మంది సభ్యులున్న ఈ సొసైటీలో ప్రస్తుతం 9.50 కోట్లు లావాదేవీలు జరుగుతున్నాయి. ఈ సొసైటీలో 1300 మంది సభ్యులు అన్ని రకాల రుణాలు రూ.9.50 కోట్లు పొంది ఉన్నారు. ఇందులో కోటి యాభై లక్షల రూపాయలు దీర్ఘకాలిక రుణాలు, రూ.50 లక్షలు మధ్య కాల రుణాలు, ఏడు లక్షల రూపాయలు స్వల్పకాలిక రుణాలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ బ్యాంకుల కన్నా ఈ పిఏసిఎస్‌లో తక్కువ వడ్డీకి రుణాలు అందిస్తున్నారు. బంగారం తాకట్టుపై కూడా తక్కువ వడ్డీకి రుణ సదుపాయం ఉంది. లాకర్ సదుపాయం కూడా ఏర్పాటు చేస్తున్నారు. వ్యవసాయదారులకు అడిగిన వెంటనే పంట రుణాలు ఇచ్చేందుకు ఇక్కడ సిబ్బంది ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నారు. కావలసిన రైతు తమ భూమికి చెందిన వన్‌బి ఫామ్‌తోపాటు భూమి పట్టాదారు పాస్ పుస్తకం తీసుకొని వచ్చి బ్యాంకు సిబ్బంది సంప్రదిస్తే వెంటనే రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు పాలకవర్గం సభ్యులు చెబుతున్నారు. ఈ సహకార బ్యాంకు ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. దీంతోపాటుగా రైతులకు కావలసిన తార్పాలిన్లు, రసాయనిక ఎరువులు కూడా ప్రైవేట్ డీలర్ల కన్నా తక్కువ ధరలకు రైతులకు అందజేయడం జరుగుతుంది. ఈ సొసైటీకి సొంత భవనం నిర్మించుకున్న తర్వాత రైతులు రాకపోకలకు, సిబ్బంది విధుల నిర్వహణకు అనువుగా ఉంది. మెయిన్ రోడ్డుకు దగ్గరలో మల్లంపాలెం రోడ్డుకు పక్కన ఈ భవనం ఉండటంతో ఈ బ్యాంకుకు ఖాతాదారులు డిపాజిట్ దారులు ఆకర్షితులై సొసైటీ అభివృద్ధికి దోహదపడుతున్నారు. సిబ్బందిని అప్రమత్తం చేస్తూ బ్యాంకు పురోభివృద్ధికి తన వంతుగా కషి చేస్తున్నట్లు బ్యాంకు ముఖ్య కార్య నిర్వహణ అధికారి (సీఈవో) బత్తిన సత్యనారాయణమూర్తి తెలిపారు. బ్యాంకుకు కావలసిన మౌలిక వసతులు ఒక్కొక్కటిగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.



చౌడువాడ పిఏసిఎస్ భవనం

సంఘ అభివృద్ధికి శాయశక్తులా కృషి



ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు నాపై ఉన్న నమ్మకంతో చౌడువాడ పిఏసిఎస్ అధ్యక్షులుగా నియమించారు. ఆయన నమ్మకాన్ని నేను వమ్ము చేయను. నా శాయశక్తులా పని చేసి సంఘ అభివృద్ధికి కృషి చేస్తాను. డిసిసిబి ఛైర్మన్, మా సంఘ డైరెక్టర్లు, సంఘ ఖాతాదారులు, సభ్య రైతులు సహకారంతో ఈ బ్యాంకు లాభాల బాటలో తీసుకెళ్లడానికి కషి చేస్తాను. మా సహకార బ్యాంకులో ఉద్యోగస్తులకు రుణ సదుపాయం, గృహాల మీద రుణం కల్పించడానికి త్వరలో చర్యలు తీసుకుంటాం.

- ఆకుల సాయి ప్రసాద్, చౌడువాడ పిఏసిఎస్ అధ్యక్షులు.

ఘనంగా వైసిపి నేత ఆళ్ల జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అనకాపల్లి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధికార ప్రతినిధి, భోగ లింగేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. గవరపాలెంలోని ఆయన స్వగృహంలో జరిగిన ఈ వేడుకల్లో ముందుగా వేద పండితులు ఆశీర్వచనం పలికారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు పూలదండలు, బొకేలు సాలువలతో సత్కరించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో వైసిపి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, వైసిపి యువజన విభాగం జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, నూకాంబిక ఆలయ ఛైర్మన్ కొణతాల మురళీకృష్ణ, శ్రీగౌరీ పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు, శ్రీ భోగలింగేశ్వర ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆళ్ల నాగేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న వైసిపి నేతలు



చోరీకి గురైన మీ సేవా కేంద్రాన్ని పరిశీలిస్తున్న సిఐ, ఎస్ఐ

మీ సేవా కేంద్రంలో నగదు చోరీ

- మండలంలో వరుస దొంగతనాలు

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవరాపల్లి మండలంలో ఇటీవల కాలంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. మండలంలోని నాగయ్యపేట పంచాయతీ శివారు సీతంపేట గ్రామంలో కొమినేని శ్రీరామ్మూర్తికి చెందిన మీసేవ, ఎపిజివి బ్యాంక్ పాయింట్ కేంద్రంలో రూ.3.60 లక్షలు చోరీ జరిగింది. ఈ మేరకు బాధితుడు శ్రీరామ్మూర్తి మంగళవారం ఫిర్యాదు చేసినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. దీనిపై సిఐ ఎస్.తాతారావు, ఎస్ఐ డి.నాగేంద్ర దర్యాప్తు నిర్వహించారు. క్లూస్ టీం ద్వారా మీసేవ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, వివరాలు సేకరించారు. ఈ దొంగతనంపై మరింత అధ్యయనం చేసి లోతైన దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ, ఎస్ఐ వెల్లడించారు. మరో వైపు సోమవారం రాత్రి మండలంలోని కలిగొట్ల పైడితల్లి అమ్మవారి ఆలయంలో దొంగలు పడ్డారు. ఇక్కడ హుండీని అపహరించే ప్రయత్నం చేసినా సాధ్యం కాలేదు. ఈ సందర్భంగా సిఐ, ఎస్ఐ మాట్లాడుతూ ఇటువంటి దొంగతనాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నేడు వికలాంగులకు మెడికల్ సర్టిఫికెట్లు జారీ

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు మరో రెండు వేల రూపాయలు పెన్షన్ పెంచేందుకు అవసరమైన మెడికల్ సర్టిఫికెట్లను ఈ నెల 6న అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలోని రూమ్ నెంబరు 8లో ఇవ్వనున్నట్లు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి బుగిడి నూక అప్పారావు తెలిపారు. 80 శాతం పైన అంగవైకల్యం కలిగిన (ఫ్లోర్ వాకర్స్, చంక కర్రలు పట్టుకొని నడిచేవారు, వీల్ చైర్‌పై ఉన్నవారు, మంచానికి పరిమితమైన) వికలాంగులకు ఈ మెడికల్ సర్టిఫికెట్లు జారీ చేస్తారని, జిల్లాలోని వికలాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డుల ఒరిజినల్, జెరాక్స్ కాపీలు, అంగవైకల్యం కలిగిన పాస్ ఫోటోలు 2 తీసుకొని హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు 9908963426 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

కరువు మండలంగా ప్రకటించాలని వినతి



తహశీల్దారు రమేష్‌బాబుకు వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నేతలు

ప్రజాశక్తి-కె.కోటపాడు

కె.కోటపాడు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి కరువు నివారణ చర్యలు చేపట్టాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యాన మంగళవారం మండల తహశీల్దారు రమేష్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయనబాబు, మండల కార్యదర్శి వనము సూర్యనారాయణ, ప్రజా సంఘాల మండల కన్వీనర్ ఎర్ర దేవుడు, సిఐటియు నాయకులు ఈర్లె నాయుడుబాబు మాట్లాడుతూ మండలంలో 30 శాతం వరినాట్లు వేయలేదని, సాధారణ వర్ష పాతం కన్నా 20 శాతం తక్కువగా వర్షపాతం నమోదైందని తెలిపారు. నీటి వసతి ఉన్నచోట రైతులు అనేక ఇబ్బందులు పడి వరి నాట్లు వేయగా, క్రిమి కీటకాల వలన అధిక భాగం వరి పంటలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. సకాలంలో వర్షాల కురవక, విద్యుత్ సరఫరా అంతంత మాత్రమే ఉండడం వలన నాటిన వరి పంటలు పూర్తిగా పండలేదన్నారు. కొద్దిగా పండిన పంటలు ఈ తుపాను ప్రభావం వల్ల తడిసిపోయి, ఈదురు గాలులకు వరి చేను నేలకొరిగినట్లు చెప్పారు. తడిసిన ధాన్యం మొలకలెత్తే ప్రమాదముందన్నారు. ఈ విధంగా రైతు ఈ ఏడాది అన్ని విధాలుగా నష్టపోయారని, కావున, మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి కరువు సహాయ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అధికారుల పర్యటన



ఎస్.రాయవరంలో డిప్యూటీ కలెక్టర్ డాక్టర్ మహేష్ సందర్శన

ప్రజాశక్తి - ఎస్ రాయవరం :మిచౌంగ్ తుఫాను కారణంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తీరప్రాంత గ్రామాల వాసులు అప్రమత్తంగా ఉండాలని తుఫాను ప్రత్యేకాధికారి, డిప్యూటి కలెక్టర్ మహేష్ సూచించారు.. మంగళవారం సాయంత్రం బంగారుపాలెం, రేవుపోలవరం తీరప్రాంతాన్ని సందర్శించారు. అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. ఎటువంటి అత్యవసర పరిస్థితినైన ఎదుర్కొనే దిశగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అందరూ సంసిద్ధులై ఉండాలన్నారు. తహశీల్ధారు విజయ్ కుమార్ , డిప్యూటీ తహశీల్ధారు శ్యామ్ కుమార్,ఎంపీడీవో రామచంద్రమూర్తి, ఈ ఓ ఆర్ డి, పంచాయతీ సెక్రటరీ, సచివాలయం సిబ్బంది, కొత్త రేవు పోలవరం గ్రామ సర్పంచ్ మల్లె లోవరాజు, ఆపద మిత్ర వాలంటీర్స్ చేపల రాజు, చోడిపల్లి వాసు పాల్గొన్నారు.

సురక్షిత ప్రాంతాలకు తరలిరండి

ఎస్. రాయవరం :తుపాన్ ప్రభావంతో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో పూరిళ్లు, శిథిల భవనాల్లో నివాసముంటున్న ప్రజలంతా అధికారికంగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని తుపాన్ ప్రత్యేకాధికారి,డాక్టర్ మహేష్ సూచించారు. ఎస్ఐ ప్రసాదరావుతోకలసి రేవుపోలవరం బంగారుపాలెం గ్రామాలలో బాధిత ప్రజలను కలిసి, వారికి అవగాహన కల్పించారు. గ్రామంలో పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళితే సురక్షితంగా ఉంటుందని ఎస్ఐ ప్రసాదరావు సూచించారు.

అచ్యుతాపురం : తుఫాన్ కారణంగా అచ్యుతాపురం మండలంలో మంగళవారం ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులపై వర్షపునీరు ఏరులై పారుతుంది. పెంకుటిల్లు పైకప్పులు దెబ్బతిని గదిలో వర్షం పడుతుందని గృహ యజమానులు తెలిపారు. ఉదయం నుంచి ఏకదాటిగా వర్షం పడడంతో బయటికి రావడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. తుపాన్ కారణంగా సముద్రతీరంలో కెరటాలు ఎగిసిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో గుడిమడుగులో ఆర్డీవో, తహశీల్దారు పర్యటించారు. చేపల వేటకు వెళ్లరాదని మత్స్యకారులకు సూచనలు చేశారు.



నక్కపల్లి తీర ప్రాంతాల్లో అధికారుల పర్యటన

నక్కపల్లి :తుపాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ అంబేద్కర్, ఎంపిడిఒ శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం మండలంలోని తీర ప్రాంత రాజయ్యపేట, అమలాపురం తదితర గ్రామాల్లో పర్యటించారు .మత్స్యకారులను వేటకు వెళ్లకుండా అప్రమత్తం చేశారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు వేటకులలో వద్దని మత్స్యకారులకు హెచ్చరికలు జారీ చేశారు .తుఫాను షెల్టర్లను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు పునరావాస కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించారు .సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు.


పునరావాస కేంద్రానికి తరలింపు

ఎస్.రాయవరం : తుఫాను కారణంగా అతి భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో కొరుప్రోలు దళిత కాలనీలో శిధిలావస్థకు చేరిన పెంకుటిళ్ళలో నివాసముంటున్న మూడు కుటుంబాలను స్థానిక అంగన్వాడకేంద్రంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తీసుకువచ్చినట్లు విఆర్ఒ వీసం శ్రీధర్ తెలిపారు. వారికి అవసరమైన భోజన వసతులను కార్యదర్శి రామలక్ష్మితో కలసి కల్పించినట్లు తెలిపారు. తీరప్రాంత గ్రామమైన రేవుపోలవరం కొత్తరేవుపోలవరం గ్రామాలలో పూరిగుడిసెలలో నివాసముంటున్న వారిని తుపాన్ రక్షిత భవనానికి తరలించినట్లు విఆర్ఒ శ్రీను, ఆపద మిత్ర చేపల రాజు తెలిపారు.



మత్స్యకారులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ప్రసాదరావు

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గణేష్

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : ముగ్గురు బాధితులకు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ రూ.2.47లక్షల చెక్కులను అందజేశారు. మాకవరపాలెం మండలం కొండల అగ్రహారానికి చెందిన అంజూరి భాగ్యలక్ష్మికు రూ.1..40లక్షలు, బిక్కవోలు ప్రసాద్‌కు రూ.35వేలు, లచ్చన్నపాలెం గ్రామానికి చెందిన సామిరెడ్డి నాగవెంకటరమణ రూ.72వేలు సిఎం సహాయనిధి ఆర్థిక సాయం చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.కార్యక్రమంలో మాకవరపాలెం ఎంపిపి రుత్తల సత్యనారాయణ, మండల వైసిపి అధ్యక్షులు రుత్తల వాసు పాల్గొన్నారు.

తాగునీటి మోటారుకు మరమ్మతులు



మరమ్మతులు చేయిస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి - గొలుగొండ : మండలంలోని పాతమల్లంపేట పంచాయతీ శివారు కొత్తపాలెం గ్రామానికి తాగునీటిని అందించే మోటారు పాడవ్వడంతో సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మీ ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. తుపాన్ సైతం లెక్కచేయకుండా ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో హుటాహుటిన మరమ్మతు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గెడ్డం ఆనంద్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎస్ఐ చొరవతో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ



రోడ్డును శుభ్రం చేస్తున్న ఎస్ఐ, స్థానికులు

ప్రజాశక్తి -ఎస్ రాయవరం : మండలంలో పెనుగొల్లు ధర్మవరం బ్రిడ్జిపై దాణాలోడ్‌తో వెళుతున్న ఐషర్ వ్యాన్ తాడు ఊడిపోవడంతో ఫీడ్ మొత్తం నేలపాలై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. స్థానికుల నుంచి సమచారం అందుకున్న స్థానిక ఎస్ఐ పి ప్రసాదరావు వెంటనే తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. రోడ్డు పాలైన ఫీడ్‌ను తొలగిస్తేగానీ వాహన రాకపోకలు సజావుగా సాగే పరిస్థితి లేదని గమనించి, అక్కడే ఉన్న కొంతమంది యువకుల సహాయం తీసుకుని పక్కనే ఉన్న కోస్టల్ రొయ్యల ఫ్యాక్టరీ నుంచి వాటర్ ట్యాంకర్‌తో నీరు తీసుకొచ్చి, యువకులతో కలసి ఎస్ఐ ప్రసాదరావు స్వయంగా రోడ్డును శుభ్రపరిచే చర్యలు చేపట్టారు. దీంతో వాహన రాకపోకలక వీలు కలిగింది. ఎస్ఐ చొరవను పలువురు ప్రశంసించారు.పోలీసులకు సహకరించిన తుంపాల రాంబాబు, గ్రామ యువకులు, పోలీసు సిబ్బందిని అభినందించారు.

160 కిలోల గంజాయితో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-రోలుగుంట : మండలంలో రత్నంపేట గ్రామ శివారులో నిర్వహించిన దాడుల్లో ఏడు సంచులతో 160కిలోల గంజాయిని పట్టుకున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. వివరాలివి. పక్కాగా అందిన సమాచారం మేరకుసిబ్బందితో దాడి చేయగా ఏడు గోనె సంచులతో ఒక వ్యక్తి అనుమానాస్పదగా సంచరిస్తూ, పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నంలో పట్టుబడ్డాడు. మూటలను తనిఖీ చేయగా గంజాయి పట్టుబడింది. మధ్యవర్తుల సమక్షంలో 160 కిలోల గంజాయిని, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనుకొని నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఫొటో మార్ఫింగ్‌పై చర్యల్లో అలసత్వం

విదసం ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు



కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేస్తున్న వెంకటరావు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ : విదసం ఐక్యవేదిక నర్సీపట్నం జోన్ అడ్వైజర్ నేతల నాగేశ్వరరావు ఫొటోను పోలీస్ హెచ్చరిక చేసిన చెడ్డి గ్యాంగ్ దొంగల పోస్టర్‌లో మార్ఫింగ్ చేసి వాట్సాప్ గ్రూపులో పోస్టు చేసిన వారిపై చట్టప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని విదసం ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ బూసి వెంకటరావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగేశ్వరరావు ఫొటోను మార్ఫింగ్ చేసి చెడ్డి గ్యాంగ్ (దొంగల ముఠా) జాబితా ఫొటోల పోస్టర్‌లో అమర్చారన్నారు.

ఒక దొంగ స్థానంలో నేతల నాగేశ్వరారవు ఫొటో మార్ఫింగ్ చేసి మన నర్సీపట్నం(ఓల్డ్ అండ్ ఒరిజినల్) వాట్సాప్ గ్రూపులో సభ్యులు సర్క్యులేట్ చేశారన్నారు సంఘటనపై అవమానం, మానసిక ఒత్తిడి, వేదనకు గురైన నాగేశ్వరరావు గత నెల 15న నర్సీపట్నం టౌన్ పోలీసులకు అనుమానితులు జాన్సన్, గ్రూప అడ్మిన్ శ్రావణ్‌లపై ఫిర్యాదు చేశారని, 18న కేసు నమోదు చేసినట్లు పోలీసులు రశీదు ఇచ్చారన్నారు. తర్వాత కేసులో పురోగతి లేకపోవడం శోచనీయమన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించి, నాగేశ్వరరావుకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం'



పుస్తకపఠనంపై అవగాహన కల్పిస్తున్న లైబ్రేరియన్ దమయంతి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : స్థానిక శాఖ గ్రంధాలయంలో ఆదివారం చదవడం మాకు ఇష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రంధాలయాధికారిణి దమయంతి ఆధ్వర్యంలో పిల్లలకు మాస్ రీడింగ్‌ను నిర్వహించి, కథల పుస్తకాలు ఒక్కొక్కరి చేత చదివించారు. అనంతరం గ్రంధాలయాల వల్ల కలిగే ఉపయోగాలను పిల్లలకు వివరించారు. ప్రతివారం నిర్వహిస్తున్న చిల్డ్రన్స్ క్లబ్ కార్యక్రమం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని సూచించారు.

గ్యాస్ డెలివరీపై ఆరోపణలు తగవు

ప్రజాశక్తి -కొత్తకోట : రావికమతం గ్రామ శివారున ఉన్న గొడౌన్ వద్ద మాత్రమే వినియోగదారులకు వంట గ్యాస్ సిలిండర్లు డెలివరీ ఇస్తామని హెచ్‌పి గ్యాస్ డీలర్, సాయి చరిష్మా ఏజెన్సీ యజమాని రాజ్యలక్ష్మి తెలిపారు. గ్రామం మధ్యలో గ్యాస్ సరఫరా చేస్తున్నారన్న ఫిర్యాదులపై స్పందించారు. విలేకరులతో మాట్లాడుతూ ఏజెన్సీకి సంబంధించిన కొత్త కనెక్షన్లు బదిలీలు ఫిర్యాదులు, ఆఫ్‌లైన్ బుకింగ్ కార్యకలాపాలకు మాత్రమే మండల కేంద్రం నవోదయ కాన్వెంట్ వద్ద ఉన్న తమ కార్యాలయానికి వినియోగదారులు రావాలని కోరారు. డోర్ డెలివరీకి సంబంధించిన సిబ్బంది నగదు లావాదేవీలకు ఖాళీ సిలెండర్లతో తమ కార్యాలయానికి వస్తుంటారని, ఇక్కడ గ్యాస్ డెలివరీ ఉండదన్నారు. శివారున ఉన్న గొడౌన్ వద్ద గ్యాస్ డెలివరీ వాహనాలకు రక్షణ లేనందున ఖాళీ సిలెండర్లుతో వాహనాలను గ్రామం మధ్యలో ఉన్న కార్యాలయం వద్ద నిలుపుదల చేస్తారని, వీటి వల్ల ప్రమాదమన్న ఆరోపణలు, ఆందోళనకు ఆస్కారం లేదని స్పష్టం చేశారు.

13 అడుగుల కొండచిలువ హతం

ప్రజాశక్తి-గొలుగొండ : మండలంలోని పాతకృష్ణదేవిపేట గ్రామస్థులు మంగళవారం ఉదయం 13 అడుగుల భారీ కొండ చిలువను హతమార్చారు. గ్రామ సమీపంలోని మామిడి తోటలో ఏర్పాటు చేసిన వలకు కొండ చిలువ చిక్కింది. దీన్ని గమనించిన రైతులు దాన్ని కొట్టి చంపారు. పాత జోగుంపేటలో కూడా భారీ పాము కనిపించడంతో గ్రామస్థులు దాన్ని హతమార్చారు.

తహశీల్దార్లతో ధర్మశ్రీ టెలీ కాన్ఫరెన్స్

- తుపాన్ ప్రభావంపై సమీక్ష

ప్రజాశక్తి-రావికమతం : మిచౌంగ్ తుపాన్ ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురవడంతో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ నియోజకవర్గంలోని నాలుగు మండలాల తాసిల్దార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, పరిస్థితిపై సమీక్షించారు.మండలాల్లోని పరిస్థితులను అడిగి తెలుసుకుని, ప్రమాదాలు చోటు చేసుకున్న ప్రాంతాలలో వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల వారీగా పంటలు, ఇతర నష్టాలపై ఆరా తీశ్యారు. అలాగే సర్పంచులు, ఎంపిటిసిలతో మాట్లాడి, గ్రామాల వారీగా తుపాన్ ప్రభావం, నష్టాలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. మేజర్ సమస్యలను తన దృష్టికి తేవాలని కోరారు.

గర్భిణులను ఆసుపత్రికి తరలింపు

ప్రజాశక్తి - రావికమతం : తుపాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు నాలుగైదు రోజుల్లో ప్రసవించే వీలున్న గర్భిణులను ఆసుపత్రికి తరలించినట్లు రావికమతం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. గర్భిణులు ప్రసవం క్లిష్టమైతే, తుపాన్ వర్షాల వల్ల ఆసుపత్రికి తరలించడం ఇబ్బంది అవుతుందన్న కారణంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.తుపాన్ ప్రభావంతో వ్యాధులు, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి అవసరమైన వైద్యం అందించేందుకు సిబ్బంది, తాము అప్రమత్తంగా ఉన్నట్లు వెల్లడించారు.

బాధితులను పట్టించుకోరా..?

మత్స్యకార యువకుల ఆవేదన



ఆవేదన చెందుతున్న మత్స్యకార యువకులు

ప్రజాశక్తి- ఎస్ రాయవరం : మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మండలంలో మత్స్యకార ప్రాంతమైన కొత్త రేవుపోలవరం గ్రామంలో రెండు రోజులుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకునే నాధుడే లేరని గ్రామ యువకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కోడా లవరోజు మాట్లాడుతూ గతంతో తుపాన్ వస్తే మత్స్యకారులకు పునరావాసం, వసతి, భోజన సదుపాయాలతోపాటు వైద్యఆరోగ్యసేవలను అందించేవారని, మంగళవారం మధ్యాహ్నం వరకు తమవైపు కన్నెత్తి చూసే వారు లేరని వాపోతున్నారు. తుఫాన్ సమయంలో మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు వీలుండని బియ్యం, నిత్యం సరుకులు పంపిణీ చేసేవారిని, కానీ ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా స్పందించాలని స్థానిక మత్స్యకార యువకులు గనగల్ల అప్పలకొండ, జామి మాధవ, అప్పలరాజు, సిరిపల్లి రాజు కోరుతున్నారు.

కూలిన ఇంటి పైకప్పు

ప్రజాశక్తి -గొలుగొండ : తుపాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని జోగుంపేట పంచాయతీ ఎస్సీ కాలనీలో పెంకిటిల్లు పైకప్పు కూలిపోయింది. ఇంటి యాజమాని కేలింగి దేముడు అప్రమత్తంగా ఉండడం వల్ల పెను ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న సచివాలయ విఆర్ఒ గోవర్ధన్ ఇంటిని పరిశీలించి నష్టపరిహారం వివరాలను నమోదు చేసుకున్నారు. అధికారులు పరిశీలించి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని దేముడు కోరుతున్నారు.

పడిపోయిన మట్టి గోడలు

రోలుగుంట :తుపాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు మండలంలోనిఆర్ల పంచాయతీ పిత్రిగడ్డ గ్రామానికి చెందిన ఆదివాసీ గిరిజనుడు మర్రి సన్యాసిరావు పూరింటి గోడ కూలిపోయింది. వీచిన గాలులకు ఇంటిపై ఉన్న గడ్డి ఎగిరిపోగా, వర్షానికి నాని మట్టి గోడలు కూలిపోయాయి. తక్షణమే బాధిత గిరిజనుడిని ఆదుకోవాలని సిపిఎం నాయకులు కె.గోవిందరావు కోరారు.

తుపాన్ బాధిత రైతాంగాన్ని ఆదుకోవాలి

▸▸ సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి లోకనాథం

▸▸ నష్టపోయిన వరి పొలాలను పార్టీ బృందం పరిశీలన

ప్రజాశక్తి-అనకాపల్లి : మిచౌంగ్ తుపాన్ కారణంగా నష్టపోయిన రైతాంగానికి పరిహారం ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం డిమాండ్ చేశారు. అనకాపల్లి మండలం తుమ్మపాల ప్రాంతాల్లో తుఫాన్ కారణంగా ముంపునకు గురైన వరి పంటలను మంగళవారం లోకనాథం నేతృత్వంలో సిపిఎం బృందం పర్యటించి పరిశీలించింది. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో తుఫాన్ రూపంలో తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు, ఈదురు గాలులకు వరి పంటతోపాటు ఇతర పంటలు కూడా దెబ్బతిన్నాయని చెప్పారు. వర్షపునీటిలో తడిసిన ధాన్యం మొలకలు వస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఈ తుఫాన్ కారణంగా రైతులు, కౌలు రైతులు పెట్టిన పెట్టుబడి రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల కరువుతో అల్లాడగా, కొద్దో గొప్పో పండిన పంట చేతికి వచ్చిన దశలో వర్షం రైతులను నిలువనా ముంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్, జిల్లా కమిటీ సభ్యులు అల్లు రాజు, నాయకులు సిహెచ్.శివాజీ తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి : ఏపి రైతు సంఘం

అచ్యుతాపురం : తుఫాన్ కారణంగా భారీ వర్షాలతో పంట నేలపాలైన వరి రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు ప్రభుత్వాన్ని కోరారు. అచ్యుతాపురం, మునగపాక మండలాల్లో మంగళవారం రైతు సంఘం నాయకులు పర్యటించి నీట మునిగిన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ అనావృష్టిని తట్టుకొని పంటలు పండించగా, నెలాఖరు నాటికి ఇంటికి ధాన్యం వస్తాయని ఆశిస్తున్న వరి రైతులకు తుఫాన్ అపార నష్టం చేకూర్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వరి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బుద్ధ రంగారావు, కౌలు రైతు సంఘం ప్రతినిధి కె.రామ సదాశివరావు పాల్గొన్నారు.



ఎస్.రాయవరంలో నేలవాలిన వరిపైర్లను పరిశీలిస్తున్న సిపిఎం నేతలు

ఎస్ రాయవరం : మిచౌంగ్ తుఫాన్ కారణంగా వరిపైర్లను నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు డిమాండ్ చేసారు. మంగళవారం మండలంలో ధర్మవరం అగ్రహారం గ్రామంలో ముంపు ప్రాంతాల్లో తుఫాన్ కారణంగా ముంపునకు గురైన వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి, ఈదురుగాలులకు వరి పంటతో ఇతర పంటలు దెబ్బతిన్నాయన్నారు. వర్షపునీటిలో వరిచేను తడిస్తే ధాన్యం మొలకలు వస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారని, తక్షణమే వారికి తగు సూచనలు, సాయం అందించాలన్నారు. ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులతో అన్ని ప్రాంతాల్లో కరువుతో అల్లాడుతుంటే, కొద్దో గొప్పో పండిన పంట చేతికి వచ్చిన దశలో వర్షం నష్టపరచడంపై రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బాధిత రైతులకుపరిహారమిచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పాలు సంఘం అధ్యక్షులు కె.బాబూరావు, మాజీ పాలు సంఘం అధ్యక్షులు ఎస్.గోవిందరావు,పి.శ్రీనువాసరావు,3 వ వార్డు మెంబరు బి.శివమణి, సిహెచ్ సంతోష్ ఎస్.రమణ పాల్గొన్నారు.

నగరంలో జడివాన



బీచ్‌లో ఎగసిపడుతున్న అలల వద్ద యువత



వర్ష ఉధృతితో ఉప్పొంగిన మ్యాన్‌హోల్



జడివానలోనే రాకపోకలు



నగరంలో విస్తారంగా కురుస్తున్న వర్షం



బీచ్‌రోడ్డులోకి వర్షపునీటితో కొట్టుకొచ్చిన బురద